అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
మంగళవారం 30మే 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ట	కనిష్ట
నల్లగొండ	41.5	24.4
సూర్యాపేట	41.5	25.1
యాదాద్రిభువనగిరి	42.3	29.8

ప్రజాసంక్షేమంలో భాగస్వామిగా ఉంటా

- అరుణోదయ సంయుక్త సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు విమలక్క

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజాసంక్షేమంలో నేను ఎప్పుడైనా భాగస్వామిగా ఉంటానని అరుణోదయ సంయుక్త సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు విమలక్క అన్నారు.సోమవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ ద్వితీయ వార్షికోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజా సంక్షేమంలో ఎల్లప్పుడూ నేను భాగస్వామిగా ఉంటానని ఒక మహిళ ఇలాంటి పెద్ద కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.అనంతరం వివిధ స్వచ్ఛంద కార్యక్రమాల్లో పనిచేస్తున్న వారిని శాలువా, షీల్డ్ సన్మానపత్రం అందించిసత్కరించారు.ఈ కార్యక్రమంలో దరువు అంజన్న, పూరి సోమన్న, మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, డాక్టర్ బ్రహ్మం,ఎం.ముత్యాలు, ఎస్సీఎస్టీ రాష్ట్ర అధ్యక్షులు పంది తిరపయ్య, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ధర్నాకు అనుమతిచ్చి అడ్డుకోవడం సరికాదు
- వీఓఏల ధర్నాకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి



నవతెలంగాణ-మాడుగులపల్లి

వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వీవోఏల కనీస వేతనం కోసం గత 43 రోజులుగా కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం సీఐటీయూ పిలుపు మేరకు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద రాష్ట్రస్థాయి సమావేశానికి మిర్యాలగూడ డివిజన్‌కు సంబంధించిన మిర్యాలగూడ, వేములపల్లి, మాడుగులపల్లి మండలాల్లోని వీఓఏలు హైదరాబాద్‌కు వెళ్తున్నారు. మార్గమధ్యలో మాడుగులపల్లి మండల కేంద్రంలో గల టోల్ ప్లాజా వద్ద పోలీసులు అడ్డగించి దాదాపు అరవై మందిని అరెస్టు చేసిన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి హుటా హుటిన టోల్గేట్ వద్దకు చేరుకుని వీవోఏలతోపాటు ధర్నాలో పాల్గొని వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. వీఓఏలు సోమవారం రాష్ట్ర స్థాయి సమావేశం కోసం ఈనెల 27న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు పోలీసు పై అధికారుల వద్ద పర్మిషన్ తీసుకున్నప్పటికీ అనుమతి ఇచ్చి కూడా మరి వారే ఆపి అడ్డుకోవడం అనేది సరైన పద్ధతి కాదన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక ఎక్కడైనా ఉన్నామా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వారు పోయే రాష్ట్రస్థాయి విస్తృ సమావేశానికి కచ్చితంగా పంపించాలని చెప్పి పోలీసు పై అధికారితో మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి చరవాణిలో మాట్లాడారు. వారు చేసే ఈ న్యాయమైన పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి వారి డిమాండ్లను న్యాయమైనవిగా భావించి వారికి తగు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీవోఏలందరినీ వాహనాలు ఎక్కించి హైదరాబాద్ తరలించే ప్రయత్నంగా వాహనాలు కదిలే వరకు అక్కడే ఉండి వెళ్లారు. ఈ ధర్నాతో టోల్ ప్లాజాకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, మల్లు గౌతమ్‌రెడ్డి, డబ్బికార్ మల్లేష్, వీవోఏల జిల్లా అధ్యక్షురాలు కప్పల లక్ష్మి, కార్యదర్శి కంటు ఇంద్రకళ తదితరులు పాల్గొన్నారు.





వీఓఏల సమ్మెలో
వడదెబ్బకు గురైన తరి బిక్షం

పెద్దవూర : సమస్యలు పరిష్కరించాలని వీఓఏలు చేస్తున్న సమ్మె 44 రోజులకు చేరింది. సోమవారం సమ్మెలో పాల్గొన్న మండల గౌరవ అధ్యక్షులు తరిబిక్షం ఎండకు వేడిగాలులకి తట్టుకోలేక వడదెబ్బకు గురయ్యారు. వెంటనే నాగార్జున సాగర్ కమలా నెహ్రూ ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు. వీవోఏల సంఘం జిల్లా అధ్యక్షులు చిలుముల దుర్గయ్య ఆయన్ను పరామర్శించి మాట్లాడారు. ప్రభుత్వం తమ పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తూ నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తూ పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దఫలవారీగా ఆర్డీవో, కలెక్టరేట్‌లను ముట్టడి చేసిన కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే సచివాలయం, ప్రగతి భవన్ ముట్టడికి కూడా వెనకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నాయని లక్ష్మి, కోశాధికారి పాతనబోయిన పద్మ, రాజేశ్వరి, సరోజ, పద్మ, శాంతి, సుజాత సత్యనారాయణ బికోజి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.





ఆకలీ, దారిద్ర్యం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ

- నీతి అయోగ్ రికమెండ్ చేసిన నిధులు ఇవ్వలేదు
- మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడల్లా ఏమైనా నిధులు ఇచ్చారా...
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి
- తెలివి లేక పార్టీ మారలే : ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ -రామన్నపేట

భారతదేశంలో ఆకలి దారిద్ర్యం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. రామన్నపేట పట్టణంలో రూ.8.5 కోట్లతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు సోమవారం సుభాష్ సెంటర్‌లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ 18 గంటలు ప్రజాసేవ చేస్తున్నారని తెలిపారు. దేశంలో జాతీయ స్థాయి అవార్డులు ప్రకటించిన ప్రతిదానిలో తెలంగాణ వాయిస్ లేకుండా ఉండడం లేదన్నారు. అత్యధిక అవార్డులు తెలంగాణకే రావడం చూస్తూంటే తెలంగాణ ప్రాంతం ఎంత అభివృద్ధి చెందుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వాలను గొప్పగా చెప్పుకుంటున్న బీజేపీ పాలిత రాష్ట్రాలైన గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ లో అభివృద్ధిచెందలేదన్నారు. ఎన్నిసార్లు తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన మోడీ ఏమైనా నిధులు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బాధ్యతాయుతమైన ప్రతిపక్షాలే లేవన్నారు. అపరిపక్వమైన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రపంచం ఆశ్చర్యపోయే లాగా దూర దృష్టితో కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ నిర్మించాలని, దానికి మోడీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. నీతి ఆయోగ్ పది వేల కోట్లు ఇవ్వాలని రికమండ్ చేసిన ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధిని చూసి బీజేపీ పాలకులు భరించలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు చేసుకునే అర్హతలు లేదని ఆయన తెలిపారు. ప్రతిపల్లె బీఆర్ఎస్ పార్టీ పాలనలో సమగ్రమైన అభివృద్ధి సాధించిందన్నారు.

తెలివి లేక పార్టీ మారలే
అందరూ రండి కలిసి పని చేద్దాం
స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

గెలిచిన పార్టీలోనే ఉంటే ఇన్ని నిధులు తెచ్చుకొని మన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోలేకపోయే వాళ్లమని, తెలివి లేక, తెలివి తక్కువై పార్టీ మారలేదని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. పార్టీ మారితేనే ఎన్నో నిధులు మన గ్రామాలకు వచ్చాయని తెలిపారు. ఉదయసముద్రం ప్రాజెక్టుకు నిధులు తీసుకురాగలిగామని, పిలాయిపల్లి కాలువ ను పూర్తి చేసుకోగలిగామని తెలిపారు. నాలుగున్నర సంవత్సరాలలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని ప్రతి వీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు వేసుకో గలిగామన్నారు. 9 కోట్లతో భువనగిరి చిట్యాల రోడ్డు నాలుగు లైన్లుగా విస్తరించనున్నామని దీంతో రామన్నపేట లుక్కే మారుతుందన్నారు. అభివృద్ధి చేస్తుంటే కొంత ఇబ్బంది ఉంటుందని అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 కు 12 సీట్లు బీఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.. స్థానిక ఏరియా ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి, నూతన భవన నిర్మాణానికి, మండల కేంద్రంలోని లోతుకుంట పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయించడానికి సంబంధిత శాఖ మంత్రికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా మంత్రి జగదీశ్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి, జడ్పిటిసి లక్ష్మి జగన్మోహన్, పిఎసిఎస్ ఛైర్మన్ బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు అప్పం లక్ష్మి నర్సు, గుత్తా నరసింహారెడ్డి, మెట్టు మహేందర్ రెడ్డి, నీల జయలక్ష్మి, కడమంచి సంధ్య ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గొరిగె నరసింహ, మండల కో ఆప్షన్ సభ్యులు ఆమేర్, పార్టీ మండల అధ్యక్షులు ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షులు పోతురాజు సాయి, నాయకులు పాల్గొన్నారు.

అధికారుల్లో లోపించిన సమన్వయం

- ప్రజావాణికి తరలివచ్చిన బాధితులు, అధికారులు
- ముందస్తు సమాచారం ఇవ్వరా అంటూ మండిపాటు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారుల మధ్య సమన్వయం లోపించింది. జిల్లా కలెక్టర్ నుండి మొదలుకొని అధికారుల వరకు సమన్వయం లేక ఇటు ప్రజలు, అటు అధికారులు, సిబ్బంది ఇబ్బంది పడాల్సిన పరిస్థితి తలెత్తింది. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిని ఈ వారం నిర్వహించకపోవడంతో వివిధ ప్రాంతాల నుంచి జిల్లా కలెక్టరేట్‌కు తరలి వచ్చిన ప్రజలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది అసహనం వ్యక్తం చేశారు. ఎండను సైతం లెక్క చేయకుండా వివిధ సమస్యలపై వచ్చిన బాధితులు మాత్రం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణిని నిర్వహించడం లేదనే విషయాన్ని ముందస్తుగా తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని ప్రశ్నిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రజావాణిని నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రజా సమస్యలపై పట్టింపు లేదా అంటూ మండిపడుతున్నారు. కాగా ఈ వారం ప్రజావాణి నిర్వహించే సమయానికి తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సీఎస్ శాంతి కుమారి వీడియో సమావేశం ఉండటం, ఆ వెంటనే వివిధ కార్యక్రమాలపై సమీక్షలు ఉండడంతో ప్రజావాణినిని నిర్వహించలేకపోయారని కలెక్టరేట్‌లోని ఓ అదికారి పేర్కొన్నారు. అయితే ప్రజావాణిని రద్దు చేస్తున్నట్లు ముందస్తు ప్రకటన జారీ చేయకపోవడం.. ప్రజావాణికి హాజరుకావాలని కలెక్టరేట్‌లోని ఓ ప్రధాన అధికారి నుండి అధికారులకు ఫోన్లో సమాచారం వెళ్లడంతో ప్రజలు మాత్రమే కాకుండా వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు కలెక్టరేట్‌కు వచ్చి ఒకరి ముఖం ఒకరు చూసుకోవడం వారి వంతయింది. చేసేదేమీ లేక వారంతా సమావేశ మందిరం బయటే నిల్చుని వెనుతిరి గారు. ఫిర్యాదుదారులు మాత్రం ఇన్ వార్డులో తమ ఫిర్యాదులను అందజేసినప్పటికీ అసహనం వ్యక్తం చేశారు. గత రెండు, మూడు వారాలుగా కలెక్టర్‌ను కలిసి తమ బాధలను చెప్పుకునేందుకు సుదూర ప్రాంతాల నుండి జిల్లా కలెక్టరేట్‌కు వస్తే తీరా ఇక్కడ ఇన్వార్డ్ సెక్షన్‌లో ఫిర్యాదులను అందజేయాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. ముందస్తుగా ప్రకటన రూపంలో విషయాన్ని తెలియజేస్తే ఇక్కడికి వచ్చేవారమే కాదని వాపోతున్నారు. ముందస్తు సమాచారం లేకపోవడంతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అందుబాటులో లేనప్పటికీ కలెక్టరేట్ ఫిర్యాదుదారులతో నిండిపోయింది. ఇప్పటికైనా అధికారులు సమన్వయంతో పనిచేసి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్యనే

- మున్సిపాలిటీని అభివృద్ధి పరుస్తా
- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవ తెలంగాణ -భూదాన్‌పోచంపల్లి



సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా శ్రేయస్ కోసం పనిచేయడమే తమ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డు లక్ష్మణ్ నగర్ భవనారుషి కాలనీలో ఉదయం నుండి పర్యటిస్తూ వార్డు సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుంటూ. వార్డులలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని పోచంపల్లి అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించి ఎంతో అభివృద్ధి చేశామన్నారు గతంలో జరగనిఅభివృద్ధి నేడు జరిగిందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని గ్రామ అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. జూబ్లీ గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌కార్యకర్త సిమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందడం మృతి దేహానికి వేసి జెండా కప్పి కుటుంబ సభ్యులను ఓదార్చారు కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

రైతులకు నాణ్యమైన వరి వంగడాలను అందించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రైతులకు నాణ్యమైన, అత్యధిక దిగుబడిని ఇచ్చే వరివంగడాలను అందించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పద్మ సీడ్స్ డిస్ట్రిబ్యూటరీ కంపెనీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. నకిలీ విత్తనాల వల్ల దిగుబడి తగ్గడమే కాకుండా సరైన పెట్టుబడులు రాక రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ మార్కెట్‌లోకి నకిలీవిత్తనాలు రాకుండా చూడాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని పనిచేస్తుందని,నకిలీవిత్తనాలు సరఫరా చేసే వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ ప్రజా గర్జనను జయప్రదం చేయండి

నవతెలంగాణ -రాజాపేట

జూన్ 4న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లక్ష మందితో జరిగే సీపీఐ ప్రజా గర్జనను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు. సోమవారం మండలకేంద్రంలో ప్రజాగర్జన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్య దర్శి ఇంజ హేమలత, దయ్యాల సిద్ధులు, బొద్దుల ఆదినారాయణ, మల్లేశం,నర్సింలు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌తో నకిలీలకు చెక్

నకిలీ విత్తనాలు అన్నదాతలను నట్టేటా ముంచుతున్నాయి. వేలకు వేలు ఖర్చు పెట్టి విత్తనాలు కొనుగోలు చేస్తే తీరా పంట దిగుబడి రాకపోవడంతో రైతులు మనస్తాపం చెంది మృత్యుఒడికి చేరుకుంటున్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకూడదని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. నకిలీ విత్తనాలకు చెక్ పెట్టేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నది.ఈ మేరకు విత్తన సంచులపై క్యూఆర్ కోడ్ ముద్రించాలని విత్తన కంపెనీలను ఆదేశించింది. ఈ వానకాలం నుంచే దీన్ని అమల్లోకి తీసుకురానున్నది. అయితే, ప్రతి విత్తన సంచిపై క్యూఆర్ కోడ్ ముద్రించి ఉంటే ఆ విత్తనాలు మొలకెత్తకున్నా, పంట దిగుబడి రాకపోయినా గుర్తించొచ్చు. విత్తనం ఎక్కడ నుంచి వచ్చింది? నిర్ణీత కాల వ్యవధిలోనే విత్తనాలు వినియోగించారా? నాణ్యత ఎంత? తదితర పూర్తి వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయంతో నాణ్యమైన విత్తనాలు అందుబాటులోకి రానుండటంతో కర్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- నకిలీ విత్తనాల నుంచి రైతులకు విముక్తి కల్పించేందుకే ప్రభుత్వ నిర్ణయం
- విత్తన సంచులపై క్యూఆర్ కోడ్ తప్పనిసరి
- ముద్రిస్తున్న విత్తన కంపెనీలు
- ఈ వానకాలం సీజన్ నుంచే అమలు

నవతెలంగాణ-నల్లగొండ

వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం.. నకిలీ విత్తనాలకు చెక్ పెడుతూ తాజాగా నిర్ణయం తీసుకుంది. ప్రతి విత్తన సంచిపై క్యూఆర్ (క్విక్ రెస్పాన్స్) కోడ్ ముద్రణను తప్పనిసరి చేసింది. విత్తనాల ప్యాకెట్లపై క్యూఆర్ కోడ్‌ను కచ్చితంగా ముద్రించాలని విత్తన కంపెనీలను ఆదేశించింది. ఈ వానకాలం సీజన్ నుంచే అమలు చేయాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఆదేశానుసారం కొన్ని కంపెనీలు క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తూ పారదర్శకతను పాటిస్తున్నాయి. ఈ ప్రక్రియతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందనున్నాయి. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏటా పలు కంపెనీలు విత్తనాలను ఉత్పత్తి చేస్తూ మార్కెట్‌లో విక్రయిస్తుంటాయి. ఈ తరుణంలో నకిలీ విత్తనాలు రైతులను నట్టేటా ముంచుతున్నాయి. నకిలీ విత్తనాలను నియంత్రించేందుకు ప్రభుత్వం మండల, జిల్లా స్థాయిలో టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి తనిఖీలు చేయిస్తోంది. అయినా ఏదో ఒక చోట నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతూనే ఉన్నారు. క్యూఆర్ కోడ్ అమలుతో నకిలీ విత్తనాల బెడద పూర్తిగా నియంత్రణలోకి రానున్నది. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాలకు చెక్ పెడుతూ క్యూఆర్ కోడ్‌ను అమల్లోకి తీసుకొచ్చింది. నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి రైతులు మోసపోకూడదనే ఉద్దేశంతో ఈ పద్ధతికి శ్రీకారం చుట్టింది. విత్తన ప్యాకెట్లపై క్యూఆర్ కోడ్‌ను ముద్రించేలా కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం వల్ల రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుతాయి. పైగా నకిలీ బెడదకు చెక్ పడుతుంది. నకిలీ విత్తనాలను నివారించేందుకు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం మండల, జిల్లాస్థాయిలో టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి ముమ్మరంగా తనిఖీలు చేయిస్తోంది. కొందరు విత్తన వ్యాపారులు లాభాపేక్షతో నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. ఈ సమస్యను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాలను పూర్తిగా నియంత్రించేలా క్యూఆర్ కోడ్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. విత్తన ప్యాకెట్లపై కంపెనీలు ముద్రించే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే విత్తనాల సమగ్ర సమాచారాన్ని రైతులు సులువుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇకపై అన్ని విత్తన కంపెనీలు క్యూఆర్ కోడ్‌ను అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.



రైతులకు అండగా క్యూఆర్ కోడ్..

డీలర్ల వద్ద రైతులు విత్తనాలను కొనుగోలు చేసి రసీదులు తీసుకున్నప్పటికీ ఆ విత్తనాలు మొలకెత్తకపోయినా, ఇతర సమస్యలతో రైతులు నష్టపోయినా సంబంధిత కంపెనీల నుంచి సరైన పరిహారం అందేది కాదు. విత్తన కంపెనీలు కేవలం సంచులు, ప్యాకెట్లపై ట్రూత్ ఫుట్ లేబుల్ అతికించి సరఫరా చేసేవి. దీంతో ఈ విత్తనాలు వంద శాతం నాణ్యమైనవిగా రైతులను నమ్మించి వ్యాపారులు సొమ్ము చేసుకునేవారు. ఇవన్నీ సమర్థనీయమైన ప్రమాణాలు కావని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం క్యూఆర్ కోడ్ విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానం రైతులకు అండగా నిలువనుంది. ప్రతి విత్తన సంచిపైనా క్యూఆర్ కోడ్ ముద్రించి ఉంటే ఆ విత్తనాలు మొలకెత్తకున్నా, ప్రకటించిన మేర మొలకలు రాకున్నా, జన్యుపరంగా పంట దిగుబడి రాకపోయినా గుర్తించొచ్చు. విత్తనం ఎక్కడ నుంచి వచ్చింది? నిర్ణీత కాల వ్యవధిలోనే విత్తనాలు వినియోగించారా? నాణ్యత ఎంత? తదితర పూర్తి వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది.

విత్తన సంచులను భద్రపర్చాలి..

రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు డీలర్ నుంచి తగిన రసీదు తీసుకోవాలి. క్యూఆర్ కోడ్ ఉన్న సంచులను భద్రపరుచుకోవాలి. దీనివల్ల ఒకవేళ సరైన దిగుబడి రాకుండా మోసపోయినట్లయితే సదరు కంపెనీ నుంచి పరిహారం పొందేందుకు వీలుంటుంది. క్యూఆర్ కోడ్‌ను వ్యవసాయాధికారులకు చూపినట్లయితే విత్తన సమగ్ర సమాచారాన్ని రైతులకు తెలియజేసేందుకు సులభంగా ఉంటుంది.

క్యూఆర్ కోడ్‌తో నకిలీ బెడదకు చెక్..
సుచరిత (జిల్లా వ్యవసాయ శాఖ అధికారి)



నకిలీ విత్తనాలను పూర్తిగా నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్యూఆర్ కోడ్‌ను అమల్లోకి తెచ్చింది. దీనివల్ల రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుతాయి. నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండా ఈ విధానం ఎంతగానో దోహదపడుతుంది. విత్తన సంచులపై క్యూఆర్ కోడ్ ఉందా? లేదా? అనే విషయాన్ని రైతులు చూసుకుని కొనుగోలు చేయాలి. రైతులు విత్తన సంచులు, ప్యాకెట్లను జాగ్రత్తగా పరిశీలించాలి. ప్రభుత్వం తీసుకున్న క్యూఆర్ కోడ్ విధానం, డీలర్లు, రైతులు, విత్తన ఉత్పత్తిదారులకు రక్షణగా ఉంటుంది.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం 30 మే 2023



తిరుమలగిరి విద్యార్థులకు గురుకుల సీట్లు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గురుకుల సెట్ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులకు గురుకుల సీట్లు ప్రాథమిక పాఠశాల తిరుమలగిరిలో నాలుగో తరగతిలో ఐదుగురు విద్యార్థులకు గాను తెలంగాణ గురుకుల పరీక్షలో ఐదుగురికి గురుకుల సీట్లు రావడం విశేషం. చెన్నబోయిన గౌతం, బోడ ఈశ్వర్, బోడ భాను ప్రసాద్, బొడ్డు సాత్విక్, వంటల హర్షిత ఉన్నారు. ఐదుగురు విద్యార్థులు గురుకుల సీటు సాధించడం పట్ల ఆ గ్రామ ఉపసర్పంచ్ చేన్నబోయిన నరేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.

బీటీ రోడ్డు మరమత్తు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి మండలంలోని జువ్విగూడెం గ్రామంలో రూ. 5.30 కోట్లతో చేపట్టనున్న చిట్యాల - షాపల్లి వయా జువ్విగూడెం, వనిపాకల, మాంద్ర, తిరుమలగిరి ఆర్ అండ్ బీ బీటీ రోడ్డు మరమత్తు పనులకు సోమవారం జిల్లా పరిషత్ ఛైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ బసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆర్ అండ్ బీ డీఈ మిర్జా బషీర్ బేగ్, ఏఈ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో నీరు, నీడ, ప్రయాణ సౌకర్యాలు కల్పించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య

నవతెలంగాణ-దామరచర్ల



ఉపాధి హామీ పని ప్రదేశాలలో నీరు, నీడ, ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంతో పాటు కొండ్రపోలు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుఎండలో మాడ పగిలే పరిస్థితుల్లో పనిచేస్తున్న ఉపాధి కార్మికులకు పనిచేసే చోట కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి కార్మికుల్ని గాలికి వదిలేసిన దుస్థితి దేశంలో ఏర్పడిందని విమర్శించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో విలీనమైన గ్రామాలలో ఉపాధి పనులు కల్పించడం లేదని దీని ఫలితంగా ఉపాధి పనులు మున్సిపాలిటీలో ఉన్న కార్మికులు కోల్పోయారని, వెంటనే కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీలలో కలిచిన గ్రామపంచాయతీలకు కేరళలోని వామపక్షం ప్రభుత్వం మాదిరిగా పట్టణ పేదలకు ఉపాధి పనులు పెట్టడం కోసం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తేవాలన్నారు. రోజుకు రెండుసార్లు ఫోటోలు అప్లోడ్ చేసే ఎన్ఎంఎంఎస్ రద్దు చేయాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు, పనిముట్లు, ఆటో చార్జీలు, సమ్మర్ అలవెన్స్, మెడల్ మెడికల్ కుట్లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం పని చూపని దగ్గర జాబు కార్డుదారులకు చట్ట ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, చేసిన పనులకు వారం వారం వేతనాలు ఇవ్వాలని, అలాగే ఉపాధి హామీ పని దినాలు ప్రతి మనిషికి 200 రోజులకు పెంచి ఉపాధి కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చట్టం తేవాలని కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూన్ 5న కలెక్టర్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలో ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, పిల్లుట్ల సైదులు, జిల్లా నాయకులు బొడ్డు బాల సైదులు, సంఘం దామరచర్ల మండలం అధ్యక్షులు, పాక గోవి, కార్యదర్శి అందుగుల హనుమంతు, ప్రజాసంఘాల నాయకులు వినోద్ నాయక్, పాపానాయక్, దయానంద్, కొండ్రపోలు గ్రామ అధ్యక్షులు పరంగి సైదులు, కార్యదర్శి పరంగి కవిత , ఉపాధి కార్మిక సంఘ నాయకులు టంగుటూరి అరుణ, పరంగి విజయ, నూతి లక్ష్మి, ఆదిమల్ల సైదులు, ఎనుగుల సతీష్, నూతి దుర్గ, నక్క సైదులు, యార్ల పద్మ, ఘనపురి శ్రీను, పగిడి వెంకటేశ్వర్లు, ఖమ్మం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సైదులుపై దాడి చేసిన ఎస్సైని సస్పెండ్ చేయాలి

అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సూర్యాపేట జిల్లా మోతే మండలం విభాలాపురం గ్రామంలో నిరసన తెలియజేస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మట్టిపెళ్లి సైదులుపై, పేదలపై అకారణంగా దాడి చేసిన మోతే ఎస్ఐ మహేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ నిరసన తెలియజేస్తున్న మట్టి పెళ్లి సైదులు, ఇతర నాయకులపై అధికార పార్టీ నాయకుల సూచన మేరకు దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని తెలిపారు. మోతే ఎస్సై మహేష్ అధికార ఒక పార్టీకి ఏజెంట్‌గా పనిచేస్తున్నారని ఆరోపించారు. మోతే ఎస్సైపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సస్పెండ్ చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

- తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం
- జులాయిగా తిరిగిన వారు కాంగ్రెస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు
- ఆత్మీయ సమ్మేళనంలోమంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి



రాబోయే సాధారణ ఎన్నికలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ స్థానాలలో బీఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా ఎగరడం ఖాయమని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం నాంపల్లి మండలంలోని పసునూరు గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో నిధులు, నీళ్లు, నియామకాలతో పాటుగా అన్ని రంగాలలో వివక్షకు గురై ఐదు దశాబ్దాల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి వైపు దూసుకుపోతుందని, ఈరోజు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణ పథకాలపై అభివృద్ధి పై చర్చించుకుంటున్నాయని, తెలంగాణ దేశానికి తలమానికంగా మారిందని తెలిపారు. రాజకీయంగా బీజేపీ తెలంగాణపై విషం కక్కుతున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం మాత్రం అభివృద్ధిలో తెలంగాణకు 30 కి పైగా అవార్డులు ఇచ్చిందంటే అభివృద్ధి జరిగినందుకనే అన్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. తెలంగాణ రాష్ట్రం నేడు దేశానికి అన్నపూర్ణగా మారిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు ఏదో ఒకటి చేరని ఇల్లు అంటూ లేదని చెప్పారు. ప్రతిపక్ష పార్టీల నాయకులకు రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని కేవలం ప్రతిదానికి వ్యతిరేకించడమే పనిగా పెట్టుకున్నారని, జులాయిగా తిరిగిన వాళ్లు ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబుకు తొత్తుగా ఉండి తెలంగాణను వ్యతిరేకించిన వాళ్లు నేడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నారని ఆరోపించారు. అలాంటి వాళ్లకు ప్రజా సమస్యలపై, పరిపాలనపై ఏం అవగాహన ఉంటుందని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారికి కేసీఆర్‌ను, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే, విమర్శించే అధికారం లేదని హెచ్చరించారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలలో బీఆర్ఎస్ జెండా ఎగరడంతోపాటుగా రాష్ట్రంలో మూడవసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, తెలంగాణ గీత కార్మిక ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్, ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, మాల్ మార్కెట్ ఛైర్మెన్ దంటు జగదీశ్వర్, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, ప్రధాన కార్యదర్శి కోరె యాదయ్య, రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు బొల్లంపల్లి వెంకటేశ్వర్లు, పసునూరు మాజీ సర్పంచ్, మండల పార్టీ అధికార ప్రతినిధి పోగుల వెంకటరెడ్డి, నాంపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మునగాల సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు ఇట్టం వెంకటరెడ్డి, ఏడుదొడ్ల ప్రభాకర్‌రెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, గజ్జల శివారెడ్డి, సపావత్ సర్దార్‌నాయక్, కామిశెట్టి పాండు, గౌర్ కిరణ్, సంజీవ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, పార్టీ సర్పంచులు, ఎంపీటీసీ, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించి, మౌలిక వసతులు కల్పించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్




మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయి ఉన్న బిల్లులను, గౌరవ వేతనాలను వెంటనే చెల్లించాలని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో మోతీలాల్‌కు కార్మికులతో కలిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం భోజన కార్మికులు అనేక సంవత్సరాల నుంచి కష్టనష్టాలను భరిస్తూ ప్రభుత్వం తమ కష్టాలను ఏనాడైనా గుర్తిస్తుందని పని చేస్తూ ఉంటే కార్మికులకు సుమారుగా నాలుగు నెలల బిల్లులు పెండింగ్‌లో ఉండడం వలన అప్పులు తెచ్చిన దగ్గర ఒత్తిడి పెరిగి కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన చెందారు. వెంటనే బకాయి బిల్లులు, వాటితోపాటు వేతనాలు పెంచిన వేతనంతో కలిపి చెల్లించాలన్నారు. పథకం ప్రారంభంలో ఇచ్చిన వంట పాత్రలు కావడం వలన అవి పలుచ భారాయని, వంట పాత్రలు, వంట షెడ్లు లేని చోట షెడ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ ఛార్జ్ పెంచి ఒక్కొక్క విద్యార్థికి స్లాబ్ రేటు 20 రూపాయలు చొప్పున నిర్ణయించి ఇవ్వాలని, తదితర ఇబ్బందులను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన తేదీ నుండి గౌరవ వేతనం 3 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులను, ఇతర ప్రజాసంఘాలను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులపై అధికారులను పలుమార్లు కలిసినప్పటికీని బిల్లులు పెండింగ్‌లో లేవని ఫిబ్రవరి వరకు చెల్లింపులు జరిగినాయని అధికారులు తప్పుడు సమాచారం చెబుతున్నారని ఆరోపించారు. కార్మికులు వంట చేసే క్రమంలో ఏదైనా ప్రమాదానికి గురైనట్లయితే వారికి ఎలాంటి ప్రమాద బీమా సౌకర్యం లేనందున కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పోస్టల్ బీమా పథకం ద్వారా కార్మికులకు పాఠశాల నిధుల నుండి బీమా సౌకర్యం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డి ఆండాలు, కోయగూర పద్మ, ఏకుల మహేశ్వరి, ఊటుకూరి అలివేలు, అల్లి అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు ప్రభుత్వ నిరంకుశ చర్య

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ





శాంతియుతంగా గత 42 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఐకేపీ వీఓఏలు చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాకు వెళ్తున్న వారిని ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయడం నిరంకుశ చర్యా అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఐకేపీ వీఓఏలు హైద్రాబాద్‌లో నిర్వహించే ధర్నాకు వెళ్తున్న సందర్భంగా ముందస్తు అరెస్టులను నిరసిస్తూ సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్యను, నల్లగొండలో జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు, తిప్పర్తి, చిట్యాల, మాడుగులపల్లి, అనేక చోట్ల వీవోఏలను హైదరాబాదు వెళ్లకుండా అడ్డుకొని ముందస్తు అరెస్టులు చేశారని తెలిపారు. సమస్యలను పరిష్కరించకుండా అక్రమ అరెస్టులతో ఉద్యమాలని అనచాలని చూడడం అవివేకమన్నారు. నిర్బంధాలను ఎదుర్కొని వేలాదిమంది హైదరాబాద్ చేరుకున్నారని, ఇందిరాపార్క్ ధర్నా విజయవంతమైందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఐకేపీ వీఓఏలతో చర్చలు జరిపి కనీస వేతనం రూ. 26వేలు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, అర్హత కలిగిన వారిని సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



దశాబ్ది ఉత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- రైతు దినోత్సవం, ఊరురా చెరువుల పండుగ నిర్వహణకు ప్రత్యేక మానిటరింగ్ కమిటీ
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లలతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడినదానికి సమాధానంగా జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జూన్ 2 న ఉదయం అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో అన్ని శాఖల ద్వారా సాధించిన ప్రగతి వివరించేలా పకడ్బందీగా దశాబ్ది వేడుకలను జూన్ 22 వరకు నిర్వహిస్తామని అన్నారు. జిల్లాలో ప్రతి రోజు ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎస్పీ అపూర్వరావు, అదనపు కలెక్టర్‌లు ఖుష్బు గుప్తా, భాస్కర్‌రావు, డీఎఫ్ఓ రాంబాబు, డీఆర్డీఓ కాళిందిని, ఆర్‌డీఓలు చెన్నయ్య, గోపిరాం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కవులను, కళాకారులను ప్రోత్సహించాలి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



కవులను, కళాకారులను గౌరవించుకుంటూ ప్రోత్సహించాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో దేవరకొండ పట్టణానికి చెందిన బలుసాని (బండారు) వనజ కుమార్ రచించిన సంకీర్తనల భక్తి గీతాలు పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులకు, కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కవి గాయకురాలుగా రాణించడం అందరికీ సాధ్యం కాదని, ఒక మహిళగా ఆమె రచించి ఆవిష్కరించిన పుస్తకాన్ని తాను ఆవిష్కరించడం పూర్వజన్మ సుకృతమన్నారు. వనజ కుమార్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని, ఎంతో మేధో మధనం చేసి పుణ్యక్షేత్రాలను సందర్శించి పాటలను రాయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ అలంపల్లి నర్సింహ, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, సాంస్కృతిక సాహితీ సమైక్య అధ్యక్షులు వీవీ. రామారావు, కార్యదర్శి వనం చంద్రమౌళి, వై 8 టీవీ ఛైర్మెన్ సీఈవో డాక్టర్ భాష్యం, యాద మోహన్, డాక్టర్ బండారు సుజాత శేఖర్, నీల పాండవయ్యా, పానుగంటి మల్లయ్య,వేముల రాజు,,బొడ్డుపల్లి కృష్ణ, బండారు అశోక్, చిదేళ్ళ వెంకటేశ్వర్లు, బండారు మల్లికార్జున్, బండారు ప్రభాకర్, బండారు రాము తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. పనుల్లో నాణ్యతతో పాటు వేగవంతం చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈ మిర్జా బషీర్ బేగ్, అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేయాలి

- ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ



బాధితులకు సత్వర న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అపూర్వరావు సంబంధింత అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

- ఆలయాల నిర్మాణాలకు విరాళాలు
- బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మెన్ పాండురంగారెడ్డి



నవతెలంగాణ-హాలియా

అనుముల మండలం హాజారిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం ఆలయ నిర్మాణానికి రూ. 10,5116, అలాగే పేరూరు గ్రామంలో నూతంగా నిర్మిస్తున్న శ్రీ. చిన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి తనవంతుగా ఆలయ మొదటి ద్వారం కి అయ్యే ఖర్చును బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మెన్ పాండు రంగారెడ్డి సోమవారం అందజేశారు. అదే విధంగా మాధారిగూడెం గ్రామానికి చెందిన మామిడి వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందటంతో రూ. 10వేలు, హాజారిగూడెం గ్రామానికి చెందిన కొండేటి సైదులు కి రూ. 10వేలు, పురం హరిత కి రూ. 10వేలు, సంకటి పెద్ద మల్లయ్య కి రూ. 10వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఆర్థికంగా సహాయం చేయడానికి బుసిరెడ్డి పౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు . మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు ఆసరాగా ఉంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో అనుముల ఎంపీపీ సుమతిపురుషోత్తం, ఎన్ఆర్ఐ కొంపల్లి శ్రీనివాస్, పెద్దవూర ఎంపీపీ గౌరవసలహాదారు చేన్ను సుందర్ రెడ్డి, తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి, పేరూరు సర్పంచ్ సుధారాణి నాగరాజు, హాజారిగూడెం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, బీఆర్ఎస్ అనుముల మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం,



హాజారిగూడెం ఉప సర్పంచ్ జమీన్ జలీల్ పాషా, నందికొండ కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, అదాసు విక్రమ్, మోహన్ నాయక్, పసుల ప్రసాద్, మనాది పురుషోత్తం, షేక్ మక్బూల్, జానిపాషా, మన్నెం వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, జానపాటి బుగ్గయ్య, కుంటిగోర్ల శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, వెంకన్న, పుల్లయ్య, శీలం రామయ్య, ప్రసాద్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనాథ్,నాగార్జునరెడ్డి, బుర్రి రాంరెడ్డి తదితురులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల అమ్మకాన్ని అరికట్టాలి

నవతెలంగాణ-మర్రిగూడ



ఖరీఫ్ సీజన్‌లో రైతులు మోసపోకుండా నకిలీ విత్తనాల అమ్మకాన్ని అరికట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని ఫర్టిలైజర్ షాపులు అధిక ధరలకు విత్తనాలను అమ్ముతున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న సన్నకారు రైతులకు సబ్సిడీ రూపంలో ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించి నకిలీ విత్తనాల అమ్మకాన్ని అరికట్టి, అధిక ధరలకు విత్తనాల అమ్మకాలు చేపట్టే షాపులను సీజ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, సొప్పరి హనుమంతు, నా రోజు మణికంఠ చారి, మైల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కట్టగురి సతీష్, శివకోటి సతీష్ యాదవ్, నాయకులు దుర్గం శ్రీశైలం, మేడి నరేష్ పీక లింగస్వామి, దుర్గ మంగమ్మ, నడింపల్లి సత్తమ్మ తదితరులుకు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

లింక్ రోడ్డు మరమ్మతులకు ప్రాధాన్యత

నియోజకవర్గంలోని గ్రామాల మధ్య లింకు రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో రూ. 5.30 కోట్లతో చేపట్టనున్న చిట్యాల - షాపల్లి వయా వనిపాకల, మాంద్ర, తిరుమలగిరి, జువ్విగూడెం ఆర్ అండ్ బీ బీటీ రోడ్డు మరమత్తు పనులకు సోమవారం ఎమ్మెల్యే చిరుమర్తి శంకుస్థాపన చేశారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్మెన్ చిన్న వెంకట్‌రెడ్డి ఉన్నారు.

సాదా సీదాగా .. సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం ఆద్యంతము ప్రజా ప్రతినిధుల నుండి ఎలాంటి ప్రశ్నలు లేకుండానే సాదాసీదాగా సాగింది. అధికారులు తమ శాఖల మూడు నెలల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శేషు కుమార్, తాహసిల్దార్ అంబటి ఆంజనేయులు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-చిట్యాలటౌన్



సమస్యల పరిష్కారం కోసం హైద్రాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు వెళుతున్న ఐకేపీ, వీఓఏలను అడ్డుకోవటమే కాకుండా సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయటం అప్రజాస్వామికమని జిట్ట నగేష్, నారబోయిన శ్రీనివాస్ విమర్శించారు. చిట్యాలలో సోమవారం తెల్లవారు జామున ఐదు గంటలకు తమ ఇండ్ల వద్దకు పోలీసులు వచ్చి అక్రమంగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తీసుకెల్లడం అన్యాయం అన్నారు. నెల రోజులకుపైగా సమ్మె చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం వీఓఏల న్యాయమైన కోర్కెలను తక్షణమే పరిష్కరించాలని, లేనియెడల ఆందోళన, పోరాటాలు ఉధృతంగా చేయవలసి వస్తుందదని హెచ్చరించారు. అనంతరం వ్యక్తిగత పూచీపై ఎస్ఐ ధర్మ వారిని విడిచి పెట్టారు.

ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

జూన్ 4 న కొత్తగూడెంలో నిర్వహించే సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానికంగా సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా గర్జన బహిరంగ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ రంగ పరిశ్రమలను రాజ్యాంగ లౌకిక వ్యవస్థల పరిరక్షణకై కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు గువ్వల అంజయ్య, అంజన, పెల్లి రామలింగం, వలపట్ల వెంకన్న, బంటు రాజేశ్వరి, ఎస్కే షమీం తదితరులు పాల్గొన్నారు.

లింగమ్మ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల పట్టణంలో 8 వ వార్డుకి చెందిన జిట్ట లింగమ్మ ఇటీవల మరణించారు. ఆమె కుటుంబ సభ్యులను సోమవారం మున్సిపల్ ఛైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట బొందెయ్య, జిట్ట చంద్రకాంత్, ఎండీ. శుకుర్, దాసరి నరసింహ, జయారపు శివ, జిట్ట రమేష్, చిత్రగంటి ప్రవీణ్, గ్యార ఇస్తారి, నర్రా బిక్షంరెడ్డి, సంతు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో అక్రమంగా మట్టితరలిస్తే ఉపేక్షించేది లేదు

- ఎంపీపీ శ్రీదేవి

నవతెలంగాణ-నకిరేకల్



చెరువులో అక్రమంగా మట్టిని తరలిస్తే ఉపేక్షించేది లేదని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నోముల గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న పెద్ద చెరువును ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అడ్డువస్తే టిప్పర్లు ఎక్కించి చంపుతామని, నాకు అందరి అండదండలు ఉన్నాయని బెదిరిస్తున్నట్లు ఎంపీపీకి విన్నవించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కుర్చ చేస్తుంటే చెరువులోని మట్టి అక్రమంగా రవాణా చేసి వాటిని ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మట్టి తరలింపులో ఎవరి హస్తము ఉన్న క్రిమినల్ కేసులు పెట్టాలని, ఇరిగేషన్ యాక్ట్ ప్రకారం ఎంత క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వారో లెక్క తేల్చి జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. పరిశీలించిన వారిలో ఇరిగేషన్ డీఈ భూషణ చారి, ఏఈ పాండు, తహసిల్దార్ ప్రసాద్ నాయక్, పంచాయితీ కార్యదర్శి రమేష్, ఎంపీటీసీ సామ మల్లమ్మ, నాయకులు సామ రవీందర్‌రెడ్డి, యాస కరుణాకర్ రెడ్డి, గ్రామస్తులు, రైతులు ఉన్నారు.

మజ్జిగ పంపిణీ
నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని అపరంజి ట్రస్టు ద్వారా పేదలకు బాటసారులకు, ప్రయాణికులకు సోమవారం డి.శ్రీనివాస్ ఉచితంగా మజ్జిగను పంపిణీ చేశారు.ఈ, సందర్భంగా ఆయన



మాట్లాడుతూ వేసవికాలంలో పేదలకు ప్రయాణికులకు బాటసారులకుఅపరంజి ట్రస్టు వారు ఉచిత మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.ఇది పేదలకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. అనంతరం శ్రీనివాస్‌కు అపరంజి ట్రస్ట్ సేవా నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట

ఉత్తమ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్‌గా రామచంద్రయ్యగౌడ్
నవతెలంగాణ-తిరుమలగిరి

లయన్స్ ఇంటర్నేషనల్ సరిగమపదనిస నేత్ర జ్యోతి, త్రైమాసిక అవార్డ్స్ హన్మకొండ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించారు.ఉత్తమ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్‌గా తిరుమలగిరి మండల లయన్స్ క్లబ్ కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న జలగం రామచంద్రయ్యగౌడ్‌ను సన్మానించారు. లయన్ బాబురావు, ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్మెన్ కన్నా పరుశరాం, గవర్నర్ ఆర్‌సీ వెంకన్న, జెడీసీ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అవార్డు పొందారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఐత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, లయన్ గణేష్, లయన్ పద్మారెడ్డి పాల్గొన్నారు.





జన చైతన్య ట్రస్టుసభ్యులకు అభినందనలు
నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పీఈటీ నూకల రామకృష్ణకు అత్యవసరంగా బీ పాజిటివ్ రక్తం అవసరం ఉందని విజయ శంకర్ చిన్న వీరయ్య జనచైతన్య ట్రస్టు నిర్వాహకులకు తెలిపారు. వెంటనే ట్రస్ట్ నిర్వాహకులు పినపరాల వంశీ, పారా సాయి, శివశంకర్ దాత ఫిరోజ్‌ను సంప్రదించి రక్తదానం చేయించారు.ఈ సంద ర్భంగా ట్రస్టు సభ్యులను పలువురు అభినం దించారు.ట్రస్టు తరపున నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.



పశ్య వెంకట్‌రెడ్డి మృతి బాధాకరం
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

పశ్య వెంకట్‌రెడ్డి మృతి బాధాకరమని,ఆయన మృతి తనను ఎంతగానో కలచివేసిందని శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని తమ్మరలో గల సీతారామఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సంతాపసభలో ఆయన పాల్గొని మాట్లాడారు.మంచితనానికి, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఉండి అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు.ఆయన అకాల మరణం తమతో పాటు వారి కుటుంబానికి తీరని లోటన్నారు. అనంతరం వెంకట్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కుమారులు పశ్య అనిల్‌కుమార్‌రెడ్డి,పశ్య నవీన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ నాయకులు చింతకుంట్లలక్ష్మీనారాయణ రెడ్డి,వంగవీటి రామారావు, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కసినిడి జయప్రకాష్, చక్కర చిన్నపరెడ్డి, వెంపటి మధుసూదన్, శేషు, గంటసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ హామీ వేతనాలు వెంటనే విడుదల చేయాలి
నవతెలంగాణ-అనంతగిరి

ఉపాధికూలీల పెండింగ్ ఉపాధిహామీ వేతనాలు వెంటనే విడుదల చేయాలని వ్యవసాయకార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు.సోమవారం మండలలోని వాయిలసింగారం గ్రామంలో ఉపాధిహామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలు ఉద్దేశించి మాట్లాడారు.గ్రామీణ ఉపాధిహామీ చట్టం కింద పనిచేసే కూలీలకు గతేడాది చేసిన పనికి వేతనాలు నేటికి విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారుల నిర్లక్ష్యం కారణంగా గతేడాది పనిచేసిన వేతనాలు సుమారు ఏడాదిపాటు రాలేదన్నారు.నాలుగు వారాలుగా పనులు వేగవంతంగా జరుగుతున్న నేటికీ వేతనాలందడం లేదన్నారు.తీవ్రమైన ఎండలో కూలీలు కష్టపడి పని చేస్తున్నప్పటికీ వేతనాలు అందకపోవడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగుజానయ్య, సీపీఐ(ఎం) మండలకార్యదర్శి రాపోలు సూర్యనారాయణ, వ్యవసాయకార్మికసంఘం మండలకార్యదర్శి కొండమడుగుల చిన్నవెంకటేశ్వర్లు, మేట్లు కొల్లు సుబ్బారావు, నేరెళ్ల నర్సయ్య, మన్నెం లింగయ్య,కలకొండ రేణుక,వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు
నవతెలంగాణ-కోదాడరూరల్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలైన సంఘటన పట్టణ పరిధిలోని శ్రీరంగపురం బైపాస్‌లో సోమవారం ఉదయం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్‌కు చెందిన దంపతులు సుశీల, రవిశంకర్ లు హైదరాబాద్ నుండి జగ్గయ్యపేటలోని తమ బంధువుల వివాహానికి వెళ్తున్నారు.ఈ క్రమంలో వారు ప్రయాణిస్తున్న కారు శ్రీరంగపురం స్టేజీ వద్దకు వచ్చిన సమయంలో అదుపుతప్పి ముందు వెళుతున్న లారీని ఢీ కొట్టడంతో కారులో ఉన్నవారికి తీవ్ర గాయాలయ్యాయి.దీంతో స్థానికులు గమనించి వారిని కోదాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.కాగా ఈ సంఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని పట్టణ పోలీసులు తెలిపారు.

మోతె ఎస్సై మహేశ్‌ను సస్పెండ్ చేయాలి
నవతెలంగాణ-అర్వపల్లి

మోతె మండలం విభాలపురం గ్రామంలో శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్దిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను అరికట్టాలని,అర్హులైన పేదలకు డబుల్ బెడ్లు ఇండ్లు కేటాయించాలని ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీపీఐ(ఎం) మండలకార్యదర్శి గోపాల్‌రెడ్డిపై పోలీసులు మూకమ్మడిగా దాడి చేయడాన్ని ప్రజాతంత్రవాదులు, మేధావులు ఖండించాలని తెలంగాణ గొర్రెల మేకలపెంపకందారులసంఘం జిల్లా సహాయకార్యదర్శి వజ్జె వినయ్‌యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ సందర్భంగా విభాలపురం గ్రామంలో లబ్దిదారుల ఎంపికను అధికారులు ఏకపక్షంగా చేశారని విమర్శించారు. లబ్దిదారుల ఎంపికలో రాజకీయజోక్యం ఉండొద్దన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండలకార్యదర్శి శిగ వెంకన్న, డీవైఎఫ్ఐ మండలనాయకుడు కొమ్ము విజయ్, జడ గణేష్‌యాదవ్, వజ్జె సాయికుమార్‌యాదవ్, చెన్నబోయిన వీరయ్య, పగిడిమర్రి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నృసింహుని నిత్యకల్యాణం
నవతెలంగాణ-మఠంపల్లి

శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రంలో సోమవారం శ్రీస్వామివారికి నిత్య కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవాలయఅనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, చెన్నూరు మట్టపల్లిరావు,కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు తూమాటిరామాచార్యులు,పద్మనాభాచార్యులు, లక్ష్మీనర్సిం హామూర్తి, ఆంజనేయచార్యులు, తదితరులు పాల్గొన్నారు.



జూన్ 5 నుండి 7 వరకు..

కల్వకుర్తిలో కేవీపీఎస్ రాష్ట్ర సామాజిక శిక్షణా తరగతులు
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట



దేశంలో పెట్రేగిపోతున్న మతోన్మాద హింసను అరికట్టడానికి, రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య విలువలను రక్షించుకోవడానికి సామాజిక ఉద్యమాన్ని నిర్మించాలనే లక్ష్యంతో సామాజిక కార్యకర్తలకు రాజకీయ తర్ఫీదునివ్వడానికి కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సామాజిక శిక్షణా తరగతులు జూన్ 5, 6, 7వతేదీలలో నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి తెలిపారు.సోమవారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో జరిగిన ఆ సంఘం జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చివేసి ఆ స్థానంలో మనుస్మృతిని ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టేందుకు యత్నిస్తుందన్నారు.ఆర్‌ఎస్ఎస్ కనుసనల్లోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు.మొత్తం ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించడం ద్వారా రిజర్వేషన్లు రద్దుకాబడి తద్వారా సామాజికన్యాయాన్ని సమాధి చేస్తుందన్నారు.మత విద్వేషాలను రెచ్చగొట్టి సమాజంలో అశాంతిని సృష్టించడం ద్వారా దేశ ప్రజల మధ్య విభజనను రెచ్చగొడుతుందని విమర్శించారు.బీజేపీ పాలిత రాష్ట్రాలలో దళితులపైన 300 రెట్లు దాడులు పెరిగాయన్నారు.రాజ్యాంగ రక్షణ కోసం రిజర్వేషన్ల పరిరక్షణ కోసం భవిష్యత్తులో సామాజిక ఉద్యమాన్ని నిర్మించడానికి రాష్ట్రస్థాయి కెవిపిఎస్ నాయకులు కార్యకర్తలకి రాజకీయ తర్ఫీదునివ్వడానికి ఈ శిక్షణా తరగతులు దోహదం చేస్తాయని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని బీఆర్‌ఎస్ కార్యకర్తల ఫలహారంగా పంచుతుందని అర్హులైనటువంటి నిరుపేద దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు.దళితబంధులో జరుగుతున్న అవినీతి పైన సమగ్ర దర్యాప్తు జరిపించి అవినీతికి పాల్పడిన నాయకులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు.దళితబంధును పారదర్శకంగా ప్రజాస్వామ్యయుతంగా నిజమైన అర్హులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మర్రినాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు,దుర్గారావు, నాగమణి, రమణ, గిరి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీడబుల్ బెడ్ రూమ్ ఇండ్లుఇవ్వాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, అర్హత లేని వారికి కేటాయించిన ఇండ్లను రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయకార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.సోమవారం ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోతె మండలం విభలాపురం, అప్పన్నగూడెం గ్రామపంచాయతీలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని అర్హత లేని వారి ఇళ్లను తొలగించాలని డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభలాపురం, అప్పన్నగూడెం గ్రామపంచాయతీల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మొదటి లిస్టులో అర్హులైన పేదలను ప్రభుత్వం అధికారులు గుర్తించాలని గుర్తించిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా విభలాపురం, రావిపహాడ్ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు అధికారులు కుమ్మక్కై ఒక్క ఇంటికి రూ.70000 నుండి లక్ష రూపాయల వరకు అక్రమంగా అర్హత లేని వారి దగ్గర డబ్బులు తీసుకొని అర్హత లేని వారికి ఇండ్లు మంజూరు చేయించారని విమర్శించారు.ఈ విషయమై అనేకసార్లు కలెక్టర్,ఆర్డీఓ, తహసీల్దార్‌కు తెలియజేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విభలాపురం, అప్పన్నగూడెం గ్రామాలలో సమగ్ర సర్వే నిర్వహించి అర్హత లేని వారిని తొలగించి అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.కొంతకాలంగా పేదలు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పట్టించుకోకుండా ఉండడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.ఓట్లు వేసిన ప్రజల పైన ఏమాత్రం గౌరవం ఉన్న ఈ గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికలో జరిగిన అక్రమాలపై స్వయంగా ఎమ్మెల్యే విచారణ చేపట్టి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయ అధికారి రామిరెడ్డికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మోతె మండల కార్యదర్శి మల్కారి గోపాల్ రెడ్డి, ,నాగం మల్లయ్య,బూడిదలింగయ్య,వెలుగు మధు,చేగువేరా, బోర్రాజు ఎల్లయ్య, వీరమల్ల వెంకట్, పెరుమాండ్ల నాగమణి, కళ్ళపల్లి సుగుణమ్మ, పులిగుజ్జు ఉప్పమ్మ,తురకరమేష్, కొండ రమణ,గోపి, రమణ, విజయ, సంద్ర ఉప్పలమ్మ, రజిత, మధు, నిర్మల, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మా స్కూల్‌కు రండి...
- మండుటెండలోనూ ప్రచారం
- ప్రయివేట్ ఉపాధ్యాయులు,సిబ్బంది పాట్లు

నవతెలంగాణ-మఠంపల్లి

ప్రయివేట్ పాఠశాలల మధ్య పోటీ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల,సిబ్బంది పడరాని పాట్లు చూస్తుంటే అయ్యో అనిపిస్తుంది.మండుటెండలో సైతం ఇంటింటికి తిరుగుతూ మాస్కూల్‌కు మీపిల్లల్ని పంపించండని వేడుకుంటున్నారు.గత విద్యా సంవత్సరం ముగిసిన 15ు రోజులకే ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది జిల్లాలో పట్టణాలు, గ్రామాల్లో,తండాలలో ఉదయం ఏడింటికే దర్శనమిస్తున్నారు.ప్రయివేట్ పాఠశాలల ప్రచార తీరుపై నవతెలంగాణ ప్రత్యేక కథనం..చేతిలో కరపత్రాలు,నోటుబుక్‌తో ఇంటింటికి తిరుగుతూ తమ పాఠశాల గురించి వివరిస్తూ,ఇద్దరు పిల్లలు ఉంటే ఒకర్ని బస్సులో ఫ్రీగా తీసుకెళ్తామని తల్లిదండ్రులను బతిమిలాడుతున్నారు.రాష్ట్రంలో ఒకపక్క ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినా పిల్లలు చేర్పించడంలో పెద్దగా శ్రద్ధ కనిపించడం లేదు.పాఠశాలలు ప్రారంభమైన తర్వాత బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని ప్రచారం చేస్తారు.ఈలోపు పిల్లలందరూ ఏదో ఒక ప్రైవేట్ పాఠశాలల్లో చేరిపోతున్నారు. ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ అలసత్వాన్ని గుర్తుతెరిగి యూకేజీ పిల్లగాళ్ళకి రూ.20వేలకుపైగా, పదోతరగతికి వచ్చేసరికి రూ.లక్షకు పైన ఫీజులు వసూలు చేస్తున్నారు.పుస్తకాలు,డ్రెస్‌ల పేరుతో వేలాది రూపాయలు దండుకుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారన్న ఆరోపణలు వినవస్తున్నాయి.ప్రయివేట్‌పాఠశాలల్లో చేర్పించే స్తోమత లేకున్నా,ఒకర్ని చూసి మరొకరు తమ పిల్లలను పట్నంలో ప్రయివేట్‌పాఠశాలకు పంపాలనే తపనతో కూలీచేసి మరి తమ పిల్లలను చదివిస్తున్నారు. ప్రయివేట్ పాఠశాలలో బట్టీ చదువులైనా,ఆటస్థలాలు లేకపోయినా అందరూ ప్రయివేట్ పాఠశాల వైపే చూస్తుండడంతో, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు చేరకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలు మూతబడి పోతున్నాయి.పిల్లలందర్నీ రకరకాల ప్రలోభాలకు గురిచేసి కోడి పిల్లలను గద్దలు తన్నుకుపోయినట్లు తీసుకుపోతున్నారు.ప్రయివేట్ పాఠశాలలో చిన్నతనం నుండి పిల్లలను చదువుకునే యంత్రంలా మార్చేస్తున్నాయి. అలాకాకుండా పిల్లలకు సమాజం పట్ల అవగాహన శాస్త్రీయ అలవర్చుకునేలా పాఠాలు నేర్పాలని విశ్రాంత అధ్యాపకులు కోరుతున్నారు.

మట్టిపల్లి సైదులుపై పోలీసుల దాడిని ఖండించండి
నవతెలంగాణ-కోదాడరూరల్

వ్యవసాయకార్మికసంఘం జిల్లా కార్యదర్శి మట్టపల్లి సైదులుపై పోలీసులు దాడి చేయడాన్ని ప్రతిఒక్కరూ ఖండించాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ముత్యాలు అన్నారు.సోమవారం పట్టణంలోని సుందరయ్యభవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మోతె మండలం విభాలపురంలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సైదులు, గోపాల్‌రెడ్డిపై పోలీసులు దాడి చేయడాన్ని ఖండించాలని కోరారు.ఎస్సై మహేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పట్టణ నాయకులు లింగయ్య, రాములు, శ్రీను, సతీష్, కాటయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మోతె మండలం విభాలపురం గ్రామంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లాకార్యదర్శి మట్టిపల్లి సైదులుపై ఎస్సై మహేశ్ దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్టు సీపీఐ(ఎం) మండలకార్యదర్శి రణపంగ కృష్ణ తెలిపారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వెంటనేఎస్సై మహేష్‌ను సస్పెండ్ చేయాలని కోరారు.

మునగాల : ప్రజా సంఘాల నాయకులు మట్టపల్లి సైదులుపై పోలీసులు చేసిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. మండలంలోని కక్కిరేణి గ్రామంలో పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని వారి పక్షాన పోరాటం చేస్తున్న వ్యవసాయ కార్మిక సం ఘం నాయకులపై పోలీసులు దాడులు చేయటం ఏమిటని ప్రశ్నించారు. మోతె మండలం విభళాపురంలో



మునగాలలో..

డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని తెలిపారు. అవకతవకలను అరికట్టాలని అర్హులై న పేదలకు డబుల్ బెడ్ ఇళ్ళు కేటా యించాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న సైదులుపై దాడి చేయడం ఏంటని ప్రశ్నించారు.ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, సీనియర్ నాయకులు పోటు పుల్లయ్య,ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, డీవైఎఫ్ఐ జిల్లాకమిటీ సభ్యులు వట్టెపు చిన్నసైదులు, ములకలపల్లి సైదులు,రావులపెంట వెంకన్న, నాగరాజు, లింగయ్య, పాల్గొన్నారు.

నేరేడుచర్ల:మోతె ఎస్సై మహేష్‌ను సస్పెండ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుమండంలోని పెంచికల్‌దిన్న గ్రామంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

లక్ష్యసాధనను విస్మరించొద్దు
నవతెలంగాణ-చింతలపాలెం

లక్ష్యసాధనను విస్మరించకూడదని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మైండ్ పవర్ లో ప్రపంచ రికార్డు గ్రహీత డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో ఫాదర్ బాల అల్లం ఆధ్వర్యంలో ద్వారా విద్యార్థులకు యువతకు జ్ఞాపకశక్తి వ్యక్తిత్వ వికాసం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యువత శక్తియుక్తులను కలిగి ఉండాలని, వాటిని సరైన రీతిలో సద్వినియోగం చేసుకున్నప్పుడు ఫలితాలు సక్సెస్‌గా మారుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ బాలఅల్లం, సిస్టర్ పుష్ప, ఫాదర్ ప్రసాద్, దొండపాడు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





కోదాడలో సందడి చేసిన సినీనటి అనసూయ
- యువతీ మహిళ వస్త్ర ప్రపంచం షాపింగ్ మాల్ ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో సోమవారం సినీనటి అనసూయ సందడి చేశారు.పట్టణంలో ప్రధాన రహదారిపై ఉన్న యువతి మహిళా వస్త్ర ప్రపంచం షాపింగ్‌మాల్‌ను జ్యోతి వెలిగించి ఆమె ప్రారంభించారు.షాపింగ్‌మాల్‌పై అంతస్తులో ఉన్న సరికొత్త వస్త్రాలను ఆసక్తిగా తిలకించారు. నాణ్యమైన వస్త్రాలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు.కాగా భారీగా తరలివచ్చిన అభిమానులు కోరిక మేరకు పాటలకు స్టెప్పులేసి యువతలో జోష్ నింపారు.ఈ సందర్భంగా ఆమెతో సెల్ఫీలు దిగేందుకు యువకులు పెద్దఎత్తున ఆసక్తి చూపారు.అంతకుముందు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ రిబ్బన్ కట్ చేసి షాపింగ్‌మాల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత, నమ్మకమైన వస్త్రాలను అందించి మహిళల మన్ననలు పొందాలన్నారు.నిర్వాహకులు



మాట్లాడుతూ కోదాడ ప్రాంతం నుండి హైదరాబాద్, విజయవాడ వంటి సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా పట్టణంలోనే మగువల మనసు దోచే యువతి మహిళా వస్త్ర ప్రపంచం షాపింగ్ మాల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.ప్రారంభోత్సవం సందర్భంగా అందిస్తున్న ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో షాపింగ్‌మాల్ నిర్వాహకులు కొప్పు రామారావు, తాటికొండ బద్రీనాథ్, అమర్‌నాథ్,బండ్ల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, ఎంపీపీ చింత కవితరాధారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు తుమ్మలపల్లి అజంతాభాస్కర్,పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, వెంపటి మధుసూదన్, స్థానిక కౌన్సిలర్ కోళ్ల కోటిరెడ్డి,కనగాల నాగేశ్వరరావు, మదీనా మీరా తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మయ్య సస్పెన్షన్
నవతెలంగాణ-చింతలపాలెం

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కానిస్టేబుల్ లక్ష్మయ్య సస్పెండ్ చేయడం జరిగిందని ఎస్సై కృష్ణారెడ్డి సోమవారం తెలిపారు. కొంతకాలంగా చింతలపాలెం పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అనంతుల లక్ష్మయ్య, అవినీతి ఆరోపణలు, వివాహిత స్త్రీలతో లైంగికఇతర సంబంధాలు పెట్టుకున్నట్టుగా ఉన్నందున, అట్టి ఆరోపణలపై లక్ష్మయ్యను రేంజ్ డీఐజీ సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు.

ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి
నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసాపురం గ్రామంలో ఉపాధిహామీచట్టంలో పనిచేస్తూ విధుల్లో నుంచి తొలగించబడిన ఫీల్డ్ అసిస్టెంట్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం సూర్యాపేటజిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాక ధనుంజయినాయుడు అధికారులకు విజ్ఞప్తి చేశారు.సోమవారం ఆయన శ్రీనివాసాపురంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పరిశీలించి మాట్లాడారు.2019వ సంవత్సరం నుంచి ఈరోజు వరకు ఫీల్డ్ అసిస్టెంట్లు లేకపోవడం వల్ల ఉపాధిహామీచట్టం పనులు సక్రమంగా జరగడం లేదన్నారు.2019 నుంచి ఇప్పటి వరకు ఈ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లేకుండానే ఉపాధిహామీ పనులను ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తి చెప్పినట్లుగానే పనులు జరుగుతున్నాయని ఆరోపించారు. 2019 నుంచి 2021 వరకు అర్హత లేని ఒక వ్యక్తి ద్వారా పనులు చేయిస్తున్నారని గ్రామంలో పనిచేసిన కొన్ని శ్రమశక్తి సంఘాలకు వేతనాలు రావడం లేదని తమ దృష్టికి వచ్చిందని, వారికి వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2003వ సంవత్సరంలో గ్రామంలో ఇండ్లు లేని వారిని గుర్తించి 186 మందికి పట్టాలు ఇచ్చారని,కానీ ఇంత వరకు స్థలం హద్దు బందులతో లబ్దిదారులకు చూపించలేదన్నారు.ఇటీవల కాలంలో మళ్లీ 294 మందికి పట్టాలిచ్చారని, కేవలం నెంబర్లు వేసి కాగితాలు ఇస్తున్నారు తప్ప ఫీల్డ్ మీదకు వచ్చి స్థలం చూపించిన పాపాన పోలేదని తెలిపారు.లబ్దిదారులైన 294 మందికి స్థలం చూపించి ఇంటి నిర్మాణం కోసం రూ.3లక్షలివ్వాలని కోరారు.



జూన్ ఒకటిన పౌరస్పందన వేదిక ఆధ్వర్యంలో రచ్చబండ
నవతెలంగాణ-పాలకవీడు

పౌరస్పందన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆ వేదిక జిల్లా కార్యదర్శి గుండా భిక్షపతి తెలిపారు.సోమవారం గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులను, స్థానికులను కలిసి కరపత్రాలను పంచి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరవుతున్నారన్నారు. విద్య, వైద్యం ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ప్రజలకు అందాలనే లక్ష్యంతో తమ వేదిక పనిచేస్తుందన్నారు.గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల సభ్యుడు గజ్వేల్లి నర్సింహారావు,తీర్థాల సైదులు, కొనకంచి అంజయ్య,ఆర్లపూడి సైదులు,శోభ, ఆదినారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.



కోళ్ల మందుల దుకాణం ప్రారంభం
నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ప్రధానరహదారిపై పోతురాజు శ్రీనివాసరావు సంబంధించిన కోళ్ల మందుల దుకాణాన్ని జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు సోమవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శెట్టి రమాదేవి, పసుపులేటి లక్ష్మీనారాయణ , శెట్టిపూర్ణచంద్రరావు, ఆకులశేఖర్, చేతులరామకృష్ణ, మలిశెట్టి సాయిబాబా, ఇతరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మెనోటీస్ అందజేత



నవతెలంగాణ -వలిగొండ

గ్రామ పంచాయితీ కార్మికులకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిన విషయంలో జూన్ 5 వ తేదీ నుండి సీఐటీయూ ఆధ్వర్యంలో తలపెట్టిన సమ్మెలో భాగంగా సోమవారం స్థానిక ఎంపీడీఓ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడవెల్లి ఎల్లమయ్య మాట్లాడుతూ సమ్మె జయప్రదం చేసేందుకు కార్మికులు అందరూ కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉక్కుర్తి యాదయ్య, ఇంజమూరి స్వామి, ఉక్కుర్తి రాములు, మారబోయిన జనార్ధన్, హేమలత, పెంటమ్మ లు పాల్గొన్నారు.

స్నేహితునికి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-బొమ్మలరామారం



1993-94 బ్యాచ్ విద్యార్థిని, విద్యార్థులు.చిన్ననాటి మిత్రుడు గత కొన్ని రోజుల క్రితం మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన కురిమిళ్ల సురేందర్ గౌడ్ అతని కుమారుడు గౌతమ్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం చిన్ననాటి పదవ తరగతి మిత్రులందరు కలిసి రూ.50వేలు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు పెంట చంద్రమౌళి ,కొడిమాల మాధవరెడ్డి, దేశెట్టి సంజీవ, కొత్తూరు మధుసూదన్, దయాకర చారి ,శ్రీశైలం, జంగయ్య, దయాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి ,సుధాకర్ రెడ్డి, జానీ మియా, బాలరాజు, తదితర మిత్రులు పాల్గొన్నారు.



బాలికలకు వృత్తి శిక్షణ

- మహిళలకు ఆర్థిక స్వావలంబన
- కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

బాలికలు వృత్తి శిక్షణలో నైపుణ్యం సాధించాలని, మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబనసాధించాలని కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా జిల్లాలోని 15 ఉన్నత పాఠశాల విద్యార్థినులకు, బీబీనగర్ మండలం రాఘవపూర్ గ్రామంలోని మహిళలకు మొత్తం కలిపి 30 కుట్టుమిషన్లు మంజూరు కాగా, పంపిణీ చేసి, మాట్లాడారు. బాలికలు విద్యార్థి దశ నుండే వృత్తి శిక్షణతో మహిళలు స్వయం ఉపాధి పొంది ప్రతి అవసరానికీ కుటుంబం మీద ఆధారపడకుండా ఆర్థిక స్వావలంబన సాధించడం కోసం జిల్లాలోని విద్యార్థినులకు కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా మంజూరైన 25 , ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా 5 కుట్టు మిషన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి , డిఆర్డిఓ ఎఫ్ఎసి నాగిరెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

నేలపట్ల ప్రైమరీ స్కూల్ భవన మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని వినతి



నవతెలంగాణ -చౌటుప్పల్

మండలంలోని నేలపట్ల గ్రామ ప్రైమరీ స్కూల్ భవన మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆ గ్రామ ఎంఎంపీటీసీ తడక పారిజాత మోహన్ సోమవారం కలెక్టర్కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్ భవనం స్లాబ్ పై పెచ్చులూడిపడుతున్నాయన్నారు. గతంలో విద్యార్థుల మీద పడడంతో గాయపడిన సంఘటనలు ఉన్నాయన్నారు. వెంటనే నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో వార్డు సభ్యులు మద్దోజు అరుణ, పిల్లలమర్రి లలిత ఉన్నారు.

'శ్రీ కనకదుర్గా దేవి దీవెనలతో ఆలేరు అభివృద్ధికి కృషి'



నవతెలంగాణ -ఆలేరుటౌన్

శ్రీ కనకదుర్గాదేవి దీవెనలతో ఆలేరు అభివృద్ధికి కృషి చేస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో సోమవారం శ్రీ కనక దుర్గాదేవి 8 వ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా దేవి మల్లేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా, ఆమె ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకొని , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలేరు ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరానన్నారు. అమ్మవారి దయతో ఆలేరు ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ దేవి ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్ , మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, మార్కెట్ వైస్ చైర్మెన్ గ్యాదపాక నాగరాజు, బేతి రాములు, జెల్లీ నరసింహులు,పత్తి వెంకటేష్,పూల శ్రవణ్, వస్పరి శివ, దయ్యాల సంపత్, ఎండి ఫయాజ్, జింకల భరత్, బింగి గణేష్, హేమెందర్,అందే భరత్,కటకం బాలరాజు, టింకు తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయంలో కుంకుమార్చన హోమం

శ్రీ కనకదుర్గ దేవి వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా దేవాలయంలో రెండవ రోజు సోమవారం ఉదయం గణపతి పూజ, కుంకుమార్చన హోమం ఆలయ ప్రధాన అర్చకులు ఆలేటి రంగన్న పంతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్, నిర్వాహకులు బేతి రాములు భక్తులకు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ కమిషనర్, పుత్తంశెట్టి చక్రపాణి దంపతులకు, ఎస్సై గుగులోతు వెంకట శ్రీను నాయక్ కి అమ్మవారి ప్రతిమలు అందజేశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు .

పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ -యాదగిరిగుట్టరూరల్

పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాదగిరిగుట్టలో పదవ తరగతి 1999-2000 బ్యాచ్ ఘనంగా నిర్వహించారు. 23 ఏండ్ల తర్వాత పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న వారంతా ఆత్మీయంగా పలకరించుకొని, ఆనాటి తీపి జ్ఞాపకాలను మననం చేసుకుంటూ ప్రస్తుత వారి కుటుంబ విశేషాలను, వృత్తుల విశేషాలను పంచుకున్నారు. గురువులు జయ మోహన్ ఆచార్యులు, విద్యావతి, కృష్ణవేణి, రవీందర్ లను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. 23 సంవత్సరాలు తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టలింగం, బాలరాజ్, నరేష్, ప్రతాప్ రెడ్డి, నదీమ్, కుమార్, రవి, జగదీష్, నాగేందర్, గణేష్, కృష్ణంరాజు, రామకృష్ణ, సుధాకర్, రాజు, శాంతి కుమార్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని అదుకుంటాం



నవతెలంగాణ -యాదగిరి గుట్ట

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 3వ వార్డులో ప్రజలకు ఆపదలో ఏల్లప్పుడు అండ గా ఉంటానని బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు.3వ వార్డు లో అనారోగ్యంతో ఇటీవల మరణించిన మేకల అంజయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ యాదవ్ ,వల్లల శివమల్లయ్య ,రాసాల సత్తయ్య, ఆవుల బాలయ్య ఎముడల వెంకటేష్ ఆకుల భిక్షపతి యాదవ్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కప్ అందజేత

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ఆవరణలో నాలుగు రోజులుగా మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ స్టేట్ లెవెల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కప్ని గెలుపొందిన క్రీడాకారులకు సోమవారం క్రీడా మైదానంలో , ఆలేరు మార్కెట్ వైస్ చైర్మెన్ వ్యాదపాక నాగరాజు ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, పూల శ్రావణ్, దయ్యాల సంపత్, ఎండి ఫయాజ్, బింగి గణేష్, బోడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సతులు సర్పంచ్‌లు..పతుల పెత్తనం

నవతెలంగాణ- భువనగిరి రూరల్



యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ప్రోత్సహించేందుకు 50 శాతం రిజర్వేషన్ కల్పించింది. రిజర్వేషన్లు భాగంగా మహిళలు పోటీచేసి సర్పంచులుగా ఎంపికయ్యారు. ప్రభుత్వం మహిళల సాధికారతే మహోన్నత లక్ష్యంతో రిజర్వేషన్ కల్పిస్తే క్షేత్రస్థాయిలో మాత్రం సతులు సర్పంచులుగా ఉన్న గ్రామాలలో పతులు అధికారం చెల్లాయిస్తూ, అధికారిక కార్యక్రమాలు మరొకవైపు అనాధికారిక కార్యక్రమాలలో స్వయంగా పాల్గొంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వివరాలను పరిశీలిస్తే ఇటీవల కాలంలో గొర్రెల పంపిణీ సబ్సిడీ పథకంపై లబ్దిదారులకు అవగాహనా కార్యక్రమం జిల్లాకేంద్రంలోని పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించారు. గ్రామ సర్పంచులు, గొర్రెల కాపర్లు, సొసైటీ సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు. సర్పంచ్ మహిళా ఉన్నప్పటికీ వారి భర్తలు అధ్యక్ష స్థానంలో కూర్చొని, ఉపన్యాసించడం కోసమెరుపు. భువనగిరి మండలం గౌస్ నగర్ గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త మండల స్థాయి అవగాహనా కార్యక్రమంలో స్టేజీపై కూర్చుని మాట్లాడడం గమనార్హం. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వారు చూసి ముక్కున వేలేసుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలోని మహిళ సర్పంచులుగా ఉన్న అన్ని గ్రామాలలో దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. మహిళలు ప్రజా ప్రతినిధులుగా రాణించాలంటే జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

- లారీల కొరతను నివారించాలి
- రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం



నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

ఖరీఫ్ సీజన్ని దృష్టిలో పెట్టుకొని వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో సర్వేలు గ్రామంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన స్థానిక రైతు సంఘం నాయకులతో కలిసి సందర్శించారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు పోసుకొని నెల రోజులు దాటుతున్నా తూకానికి నోచుకోని దుస్థితి నెలకొందన్నారు. తూకంకోసం ఎదురుచూస్తున్న రైతులతో మాట్లాడారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ట్రాన్స్పోర్ట్ టెండర్ దారులు లారీల కొరత సృష్టించడం వల్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల దాటుతున్న కుప్పలు పోసుకున్న రైతుల్లో సగం మందివి తూకం వేయని దుస్థితి నెలకొందన్నారు.సర్వేలు గ్రామం లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 420 మంది రైతులు ధాన్యం కుప్పలు పోయగా 161 మంది రైతులకు సంబంధించిన 3284 7 బస్తాలు తూకం వేసి 41 లారీల్లో మాత్రమే తరలించారాన్నారు. పుట్టపాకలో 130 మంది రైతులు ధాన్యం తీసుకురాగా 27 మంది కి సంబంధించిన 23 58 క్వింటాళ్లు తూకం వేసి 8లారీల్లో మాత్రమే తరలించారన్నారు.చిల్లాపురంలో 230 మంది రైతులు దాన్యం తెచ్చి కుప్పలు పోసుకోగా 95 మంది రైతులకు సంబంధించిన ధాన్యాన్ని 14740 బస్తాలు తూకం వేసి 21 లారీల్లో ధాన్యం తరలించారు. ఈ విధంగా తూకం వేసి ధాన్యం తరలించినట్లయితే ఇంకా రెండు నెలలైనా రైతులందరి ధాన్యం తూకం కాని పరిస్థితి నెలకొందన్నారు.స్థానిక అధికారులు జోక్యం చేసుకొని లారీల కొరతను నివారించాలన్నారు. స్థానికంగా ఉన్న లారీలకు ట్రాక్టర్లకు ధాన్యం తరలించేందుకు అనుమతులు ఇవ్వాలన్నారు.తూకం వేసిన ధాన్యానికి వారం రోజుల్లో డబ్బులు చెల్లించే విధంగా చూడాలన్నారు.రైతు ధాన్యానికి ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకపోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రైవేటు వడ్డీ వ్యాపారలను ఆశ్రయిస్తున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈయన వెంట రైతు సంఘం నాయకులు బద్దం మల్లారెడ్డి,వర్ధం శేఖర్,గంట వెంకటేశ్వర్లు, దో డ అనంతరెడ్డి,నలపరాజు వెంకటయ్య, చాపల వెంకటయ్య,పలువురు గుజ్జా, సర్వేలు గ్రామాలకు చెందిన రైతులు ఉన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం18 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, వారికి పెట్టే పరీక్షలను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆశా వర్కర్ల ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియారిటీ ఉన్న ఆశా వర్కర్లకు కొత్తగా ఎగ్జామ్ నిర్వహిస్తామని, ఎగ్జామ్ ఉత్తీర్ణత సాధిస్తేనే ఆశా వర్కర్స్ కు సర్టిఫికెట్ ఇస్తామని, ఫెయిల్ అయితే ఆశాలను విధుల నుండి తొలగిస్తామని ప్రభుత్వం చెప్పడం అన్యాయమన్నారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జూన్5 న పీహెచ్సీల ఎదుట ధర్నాలు, జూన్ 12న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూజిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, భోద భాగ్య , ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి కసగోని లలిత, జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష, జిల్లా కోశాధికారి పుష్ప, జిల్లా నాయకురాలు అలివేలు, మల్లీశ్వరి,ప్రమీల, సుజాత, అనిత, నాగలక్ష్మి, సౌబాగ్య, ఐలమ్మ పాల్గొన్నారు.

వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ- రాజాపేట



మండలంలోని జాల గ్రామంలో ఠాకూర్ శివ చరణ్ సింగ్ జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను సోమవారం ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా గ్రామంలో ఇంటికొకరికి చొప్పున 300 క్యాన్లను పంపిణీ చేశారు. వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఉచిత నీటిని అందిస్తున్న ఠాగూర్ ప్రమోద్ సింగ్, నాగరాణి లను ఎమ్మెల్యే అభినందించారు. ఠాగూర్ ప్రమోద్ సింగ్ మాట్లాడుతూ సుమారు రెండు లక్షల రూపాయలు వెచ్చించిన ఈ ప్లాంటు ద్వారా గ్రామంలో ఉచితంగా ఫిల్టర్ వాటర్ ను అందించనున్నట్లు తెలిపారు. గతంలో కూడా మండల పరిషత్ కార్యాలయంలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తన తండ్రి శివ చరణ్ సింగ్ జ్ఞాపకార్థం కూలింగ్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించినట్లు ప్రమోద్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి, రేగుసిద్దులు, గుర్రం నరసింహులు ,నరేందర్ ,ఎడ్ల బాలలక్ష్మి, ధర్మేందర్ సింగ్ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన



నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని తూర్పు గూడెంలో వ్యక్తిగత పరిశుభ్రతపై. గ్రామస్తులకు సర్పంచ్ వంగాల శ్రీశైలం ,ఏఎన్ఎం కవిత రెడ్డి సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి ఆవరణంలో పిచ్చి చెట్ల మొక్కలు తొలగించుకుని పరిశుభ్రత పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సలీం, పంచాయతీ కార్యదర్శి ఇందిర, ఉప సర్పంచ్ రాణి ,ఆశా వర్కర్ షీలా ,వార్డు సభ్యులు, పంచాయతీ , మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను హెచ్చు తగ్గులపై ..

అభ్యంతరాలుంటే దరఖాస్తు చేసి సరిచేసుకోవాలి

- మున్సిపల్ చైర్మెన్ వేన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



నివాస గృహాలకు ఆస్తిపన్నుకు సంబంధించి విధించిన ఆస్తిపన్ను హెచ్చుతగ్గులపై అభ్యంతరాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని సరిచేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ వేన్‌రెడ్డి రాజు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పన్ను విధింపు ఉంటుందన్నారు. భవన్ యాప్‌లో సదరు ఆస్తిని పొందుపరిచి పన్ను విధించడం జరుగుతుందన్నారు. గతంలో గ్రామ పంచాయతీ చట్టంలో ఉన్న నిబంధనల మేరకు నిర్మాణంలో ఎక ఎస్ఎఫ్టీ రూ.1050 గా నిర్ణయించారని, ఇప్పుడు కూడా అదే విధానం అమలు జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలపై అధిక భారం పడొద్దని వారి ఇబ్బందిని గమనించి మున్సిపల్ సమావేశంలో తీర్మాణించి గతేడాది మే11న సీడీఎంఏకు లేఖ కూడా రాశామన్నారు. ఆ మేరకు పన్నుల విధానంలో కొని సవరణలు చేస్తూ తగ్గించడం జరిగిందన్నారు. ఇంకా ప్రజలకు అనువుగా ఉండే విధంగా మరోసారి ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పన్ను తగ్గించే ప్రయత్నం చేస్తానని హామీనిచ్చారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ఇటీవల మున్సిపల్ మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు రూ.25కోట్లు మంజూరై టెండర్ దశలో ఉన్నాయన్నారు. మరో రూ.25కోట్లు త్వరలో విడుదల కానున్నట్లు తెలిపారు. గతంలో మంజూరైన మరో రూ.20కోట్లతోచేపట్టిన సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 21 ఫిర్యాదులను స్వీకరించారు. రెవిన్యూ శాఖ పదకొండు, అటవి శాఖ ఒకటి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ 1, డిఆర్డిఏ 1, జిల్లా పంచాయతీ శాఖ మూడు, పోలీస్ శాఖ ఒకటి, ఇరిగేషన్ శాఖ ఒకటి, వ్యవసాయ శాఖ ఒకటి, మొత్తం 21 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సూపరెంట్ పిరామారావు, రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బొమ్మ బాలకిషన్ మరణం సీపీఐకి తీరని లోటు

నవతెలంగాణ -యాదగిరి గుట్ట



సీపీఐ మండల సమితి నాయకులు, సీనియర్ నాయకులు బొమ్మ బాలకిషన్ మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ అన్నారు.సోమవారం బాలకిషన్ భౌతిక దేహం పైన ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా పార్టీలో చురుకైన క్రమశిక్షణ కార్యకర్తగా పనిచేశారని. యాదగిరి గుట్ట పట్టణ కార్యవర్గ సభ్యునిగా పట్టణ ప్రజల సమస్యలపై కార్యక్రమాల నిర్వహణలో , చేనేత కార్మిక సమస్యలపై అనేక కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ బబ్బురి నాగయ్య, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, సయ్యద్ బాబా, జిల్లా సమితి సభ్యులు బబ్బురి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి జిల్లా జానకి రాములు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పేరబోయిన కిష్టయ్య, సీనియర్ నాయకులు దండబోయిన వీరస్వామి, ఎండి ఇస్మాయిల్, గుండు వెంకటేష్, బొమ్మగాని రాములు తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల రామకృష్ణారెడ్డి పూజలు

నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో సోమవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి, గౌరిపెల్లి సంతోష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, సత్యనారాయణ, రామచంద్రం, కుమార్,తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్ రూ.10వేలు ఇవ్వాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ -వలిగొండ



వికలాంగులకు పింఛన్ రూ.10వేలు ఇవ్వాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్‌చేశారు. సోమవారం వలిగొండ రైతు మార్కెట్ చర్చి కాలనీ లో సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ కల్పించేందుకు ప్రత్యేక చట్టం చేయాలని, 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, ప్రభుత్వ శాఖల్లో కలిగి ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ రైతు మార్కెట్ చర్చి కాలనీ అధ్యక్షురాలు కమరమ్మ కార్యదర్శి ఎదురుగుట్ల రవి ఎదురుగుంట్ల సోలామితి రాములు పాల్గొన్నారు.

ఆవిర్భావ ఉత్సవాల కన్నా ముందు ప్రజా సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-మోత్కూర్



తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాల కన్నా ముందు ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామశాఖ సమావేశం కొంపల్లి గంగయ్య అధ్యక్షతన నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట అమ్ముకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారని, వర్షాలతో తడిసి మొలకెత్తిన, రంగు మారిన ధాన్యం కొంటామని కొనకుండా నానా కొర్రీలు పెడుతుండడంతో నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలతో వంట నష్టపోయిన రైతులకు సీఎం కేసీఆర్ ఇస్తామన్న రూ.10వేల సహాయం నేటికీ అందలేదని తెలిపారు. జూన్ 2 నుండి 20 రోజుల పాటు తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలు నిర్వహిస్తే ఎలా సంతోషంగా పాల్గొంటారని, ఉత్సవాల నిర్వాహనకు వందల కోట్లు ఖర్చు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, గ్రామశాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి సోమరాజు, లక్ష్మణ్, గంగయ్య సైదులు, యాదగిరి పాల్గొన్నారు.

చేనేత పారిశ్రామికులకు నూలు పంపిణీ

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని సిరిపురం చేనేత సహకార సంఘంలోని పారిశ్రామికులకు పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్ చేతుల మీదుగా నూలు పంపిణీ చేశారు. పారిశ్రామికులు ఈ నూలును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం సిరిపురం చేనేత సహకార సంఘం మాజీ మేనేజర్ కాటబత్తిని వెంకటేశం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో సహకార సంఘం పక్షాన శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, ఉప సర్పంచ్ దాసి రెడ్డి శ్రవణ్ కుమార్, సంఘ పాలకవర్గం పున్న వెంకటేశం, అప్పం శ్రీనివాస్, మిర్యాల భాస్కర్ పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామికి ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలోని కొలనుపాక గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కట్టమహేశ్వరస్వామి కల్యాణ మహోత్సవానికి సోమవారంఆలేరు శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నర్సింలు, నాయకులు ప్రవీణ్, గణేష్, పాండు ,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ- రాజాపేట



మండలంలోని పారుపల్లి గ్రామంలో భూపతి ఎల్లయ్య ,కుందేళ్ళ రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాలకు శ్రీరామ్ బేకర్స్ ప్రొప్రైటర్ విజయ్ కుమార్ రెడ్డి రూ.2500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల శ్రవణ్ కుమార్ రెడ్డి, భూపతి పెద్దబాబురావు, తాడూరు రవిరాస మల్ల కర్ణాకర్, ప్రశాంత్, కపిల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

నవతెలంగాణ- ఆలేరుటౌన్



మండల కేంద్రంలో సోమవారం ఉత్తరనక్షత్రం సందర్భంగా శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు స్థానిక బస్టాండ్ దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సేవా సమితి సభ్యులు, మొరిగాడి వెంకటేష్, ఎలుగల చంద్ర మౌళి, పాశికంటి. శ్రీనివాస్, మంగళపల్లి. నాగరాజు, ములుగు బద్రీనాథ్,హరీష్ ,పత్తి సిద్దులు, కుమార స్వామి, కొత్వాల్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆలేరు మండల ఇన్‌చార్జి గణేష్ నియామకం

నవతెలంగాణ- ఆలేరురూరల్

ఆలేరు మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల ఎన్‌చార్జిగా తుడుం గణేశ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ తాటికాయల నరేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గ్రామ గ్రామాన దళితులు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గూడుపు మధు, జయరాజు, గంధ మల్ల కిష్టయ్య, సోమిడి రాజు, కందుల యాదగిరి, శ్రీరాముల నవీన్, నరేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ ఎస్ఐ బదిలీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



కొంతకాలంగా పెన్ పహాడ్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న బత్తిని శ్రీకాంత్‌గౌడ్ బదిలీపై నల్లగొండ జిల్లా కేతపల్లి మండలానికి వెళ్లనున్నారు. కాగా పెన్‌పహాడ్ మండలానికి నూతన ఎస్ఐగా ఎవరు రానున్నారో వేచి చూడాల్సి ఉంది. ఈయనతో పాటుగా మట్టంపల్లి ఎస్ఐగా కొనసాగుతున్న ఇరుగు రవిని చిట్యాల మండలానికి, చిట్యాల మండల ఎస్ఐగా కొనసాగుతున్న ధర్మాను తిప్పర్తికి బదిలీ చేశారు.

అనాథలకు అండగా జ్ఞానసుందర్

నవతెలంగాణ-అడ్డగుడూర్

తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడురు మండలం చిర్రగుడూర్ గ్రామంలో బొడ్డు నాగయ్య ,లక్ష్మీ దంపతులు చనిపోయారు.ఈ సందర్భంగా వారి పిల్లలు గణేష్ , కావ్య, సంపత్ లు అనాథలు అయ్యారు. తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా ఉన్న పిల్లలను టిపిసిసి సీనియర్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ ఓదార్చి సోమవారం అనాధ పిల్లలకు అండగా 5 వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అమ్మానాన్నలు చనిపోయి అనాథలుగా మిగిలిన పిల్లలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని జ్ఞానసుందర్ భరోసా కల్పించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తలూరి సోమనారాయణ, వల్లంభట్ల రవీందర్ రావు ,కోటమర్తి సర్పంచ్ చిప్పలపెల్లి బాలు తదితరులు పాల్గొన్నారు.

రూ.5 వేల మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర

తిరుమలగిరి సాగర్ మండలం కొంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వైష్ణవి కన్ స్ట్రక్షన్స్ చైర్మెన్, పారిశ్రామిక వేత్త బుసిరెడ్డి పాండురంగారెడ్డి తన ఫౌండేషన్ ద్వారా సోమవారం పెద్దవూర మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో వేసవి తాపం నుంచి ఉపశమనం పెందేందుకుగాను 5 వేల మజ్జిగ ప్యాకెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. అంతేకాక పేదలకు అండగా నేనున్నాను అంటూ ముందుకు వచ్చి వారికి ఆర్థిక సాయం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న సిబ్బంది, అక్కడికి వచ్చిన ప్రజలకు, ఆస్పత్రికి వచ్చే రోగులకు ఆయన చేపడుతున్న సేవలు అభినందనీయమని మండల ప్రజలు కొనియాడుతున్నారు.

అంతర్రాష్ట్ర గంజాయి సరఫరా నిందితుల అరెస్టు

- రూ.24 లక్షల విలువగల గంజాయి, మూడు సెల్‌ఫోన్లు.. ఒక కియా కారు స్వాధీనం
- నిందితుల అరెస్టు , రిమాండ్‌కు తరలింపు
- వివరాలు వెల్లడించిన డీసీపీ రాజేష్‌చంద్ర

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



గంజాయి సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు డీసీపీ రాజేష్ చంద్ర తెలిపారు. సోమవారం డీసీపీ తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని ఉస్మానాబాద్‌కు చెందిన రాజు షిండే, సంజయ్ చవాన్, శ్రావణ్ చున్ని లాల్ శర్మ, రాహుల్ శిండే లు అదే రాష్ట్రానికి చెందిన ముక్తార్ సూచన మేరకు గంజాయిని తరిలిస్తూ ఉండేవారు. గంజాయిని తరలిస్తున్న క్రమంలో నలుగురిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం జిల్లాలో గంజాయిని తీసుకొని రావాలని చెప్పాడు. ఆ నలుగురు అక్కడ గంజాయి తీసుకొని కారులో మహారాష్ట్రకు వెళ్లేందుకు బయలుదేరారు. బయలుదేరిన క్రమంలో గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఈనెల 28న రామన్నపేట పట్టణ కేంద్రంలో భువనగిరి – చిట్యాల రోడ్డు మార్గంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భువనగిరి ఎస్ఓటి పోలీసులతోపాటు రామన్నపేట పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో వాహనాలు తనఖీ చేపట్టారు. అనుమానం వచ్చిన కారును ఆపి అందులో ప్రయాణిస్తున్న నలుగురిని విచారించారు. అనుమానాస్పదంగా మాట్లాడడంతో కారులో గంజాయి ఉన్నట్టు గుర్తించి వారిని అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్కు తరలించారు. వారి నుంచి సుమారు 24 లక్షల విలువ చేసే 120 కిలోల 60 గంజాయి ప్యాకెట్లు, మూడు సెల్ ఫోన్లు, ఒక కియా కారు ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి సోమవారం వారిని రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. అంతరాష్ట్ర గంజాయి రవాణా చేస్తున్న ముఠా సభ్యులు తెలంగాణ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గంజాయి సరఫరా చేస్తూ ఇతరుల సూచన మేరకు అందజేస్తుంటారు. ఎవరి సూచన మేరకు వీరు గంజాయి సరఫరా చేస్తున్నారో దర్యాప్తు చేస్తున్నట్లు, త్వరలోనే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయిని పట్టుకున్న పోలీసులను అభినందించారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ ఏసీపీ ఉదయ్ రెడ్డి, రామన్నపేట సిఐ మోతీరం, ఎస్ ఓటి సిఐ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు వేతనం వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-బీబీనగర్

గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వేతనం వెంటనే అమలు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, సోమవారం నాడు మండల కేంద్రంలోని స్థానిక ఎంపీ ఓ జాకీర్ కు కార్మికులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు, సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మినెంట్ చేయాలని పి ఆర్ సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ వేతనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 బిల్ కలెక్టర్లకు, కారోబార్లకు 19500, కంప్యూటర్ ఆపరేటర్లకు 22,550, వేతనంగా చెల్లించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహిళా పొట్ట యాదమ్మ, జిల్లా కార్యదర్శి గడ్డం ఈశ్వర్, మండల అధ్యక్ష కార్యదర్శులు పాషం బాలయ్య, మంద యాదగిరి, నాయకుడు రమేష్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఆవిష్కరణ

నవతెలంగాణ-దేవరకొండ

బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అమ్మమ్మ- జర్పుల రుక్కమ్మ, తాతయ్య జర్పుల బిచ్య నాయక్ స్మారక విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని విగ్రహాలను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి చైర్మన్ గుత్తాను కలిసిన కౌన్సిలర్ల బృందం

దేవరకొండ :దేవరకొండ మున్సిపల్ కౌన్సిలర్ల బృందం సోమవారం మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ మున్సిపల్ చైర్మెన్ వడ్త్య దేవేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు దేవరకొండ నియోజక వర్గంలో జరుగుతున్న తాజా రాజకీయాలను చర్చించారు. గుత్తా సుఖేందర్‌రెడ్డిని కలిసిన వారిలో కౌన్సిలర్లు జయప్రకాశ్, రైయిస్, చెన్నయ్య, శ్రీధర్‌గౌడ్, అజీమ్, పోన్నా బోయిన సైదులు, శ్రీనుయాదవ్, సత్యనారాయణ, గుద్దెటి సత్యం, యాదయ్య, రవీందర్ నాయక్, ఖాదర్ బాబా తదితరులు ఉన్నారు.

మతోన్మాదంకి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మతోన్మాదం కార్మికుల మధ్య అనైక్యత ను సృష్టిస్తుందని,దానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం లు పిలుపునిచ్చారు.సోమవారం సీఐటీయూ అధ్వర్యంలో మతోన్మాదం – కార్మికులపై ప్రభావం అనే అంశంపై జిల్లా కార్యాలయంలో సెమినార్ నిర్వహించారు.ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని,కార్మికులు కష్టపడి పనిచేసిన కనీసం కుటుంబం గడిచే పరిస్థితులు దిగజారుతున్నాయని మరోవైపు సతకోటీశ్వర్లు మరింత ధనవంతులు అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.కార్మికులు కనీస వేతనాలు కోసం పోరాటాలలో రాకుండా ,ప్రజలలో ప్రభుత్వాలపై తిరుగుబాటు రాకుండా మతం చిచ్చు రేపి ప్రజలను ,కార్మికులను చిల్చూతు పబ్బం గడుపుకుంటుందని బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు.దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన క్రీడాకారులు నెలల తరబడి న్యాయం కోసం పోరాడుతున్న మోడీ ప్రభుత్వం మాత్రం పట్టించు కోవడం లేదని విమర్శించారు.దేశ ప్రథమపౌరురాలు రాష్ట్రపతిని నూతన పార్లమెంట్ భవనం ప్రారంభానికి అహ్వానించకపోవడం మనుధర్మ శాస్త్రం భాగమేనని విమర్శించారు. బిజెపి మతతత్వ విధానాలపై కార్మికులు పోరాడితేనే మనహక్కులు సాదించుకొగలమని తెలియజేశారు.ఈ సెమినార్ లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, భొడ భాగ్య, జిల్లా కమిటి సభ్యురాలు కసగోనీ లలిత, జిల్లా నాయకురాలు రంగ సంతోష, పుష్ప,అలివేలు,ప్రమీల,సుజాత,అనిత, ఐలమ్మ పాల్గొన్నారు.



కేంద్రనిధులతోనే తెలంగాణలో పలు పథకాలు

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి

నవతెలంగాణ- రామన్నపేట

కేంద్రం అందించే నిధులతోని తెలంగాణ రాష్ట్రంలోని పలు పథకాలు నిధులు అందుతున్నాయని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి అన్నారు. మండల కేంద్రంలోని జేపీ ఫంక్షన్ హాల్ లో సోమవారం బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాని మోడీ ఆయంలోనే భారతదేశ అభివృద్ధి దశ దిశ మారిందని అన్నారు. ప్రధాని మోడీ 9 సంవత్సరాల పాలన పూర్తి సందర్భంగా ఈనెల 30న ఐదు విభాగాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి చాలా వ్యతిరేక ఉందని, కెసిఆర్ పాలన అవినీతిమయంగా మారిందని ఆరోపించారు. బండి సంజయ్ నాయకత్వంలో తెలంగాణలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. బిజెపి యాదాద్రి జిల్లా అధ్యక్షులు పి.వి శ్యాంసుందర్రావు అధ్యక్షతన వహించిన ఈ సమావేశంలో నాయకులు కాచం వెంకటేశ్వర్లు, గూడూరు నారాయణరెడ్డి, దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, పాశం భాస్కర్, నల్ల నర్సింగరావు, నకిరేకంటి మొగులయ్య, తాటిపాముల శివకృష్ణ, గర్దాసు సురేష్, కన్నె కంటి వెంకటేశ్వర చారి, నకరికంటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

భువనగిరిరూరల్ :రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాయగిరి పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..కునూరు గ్రామానికి చెందిన వడ్డీ శ్రీధర్ (23 సంవత్సరాలు) అనే వ్యక్తి కూనూరు నుంచి రాయగిరికి వెళ్తుండగా టిప్పరు సైడ్ నుంచి ఢీ కొట్టింది. దీంతో శ్రీధర్ కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అదే సమయంలో టీవీఎస్ ఎక్సెల్ పై వెళ్తున్న మరొక వ్యక్తి రాములు కూడా గాయపడ్డారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు.

జీపీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-నాంపల్లి



గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని మండలంలోను నాంపల్లి, చిట్టెంపహాడ్, నెమిల్లగూడెం, దామెర, మహ్మదాపురం, నేరెళ్లపెల్లి, పెద్దాపురం, చలవానుకుంట పస్నూరు, గ్రామాలలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాలను సోమవారం ఆయా గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని, పీఆర్సీ నిర్ణయించిన బేసిక్ వేతనం చెల్లించాలని, ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600, బిల్ కలెక్టర్లకు 19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు 22,750 రూపాయలు నిర్ణయించి ఇవ్వాలన్నారు. మొత్తం 13 డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు కారోబర్లు, బిల్ కలెక్టర్లు, మరియమ్మ, వైష్ణవి, ఈరమ్మ, సులోచన, లక్ష్మమ్మ, రాములమ్మ, పార్వతమ్మ అక్బరలి, వెంకటయ్య, పద్మ, సత్యనారాయణ, రవి, దామర రాములు, నాంపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి 2023-24 విద్యా సంవత్సరానికిగాను పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి విద్యార్థికి సకాలంలో పాఠ్యపుస్తకాలు అందేటట్టు అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే. వెంకటేశ్వర్లు, ఎంఈఓ గురువారావు, జెడ్పీహెచ్ఎస్ శివన్నగూడ ప్రధాన ఉపాధ్యాయులు లింగయ్య, యూపీఎస్ సరంపేట ప్రధాన ఉపాధ్యాయులు శ్రీను, తిరుగండ్లపల్లి ఉపాధ్యాయులు కృష్ణయ్య, ఎంఐఎస్ సైదులు, ఎల్‌డిఏ రాములు, సిఆర్పిఎస్ కృష్ణయ్య చంద్రయ్య, రమేష్, రహీం తదితరులు పాల్గొన్నారు.

బీభత్సం సృష్టించిన గాలివాన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

గాలి వాన ఒక్కసారి బీభత్సవం సృష్టించింది. రేకుల షెడ్డు ఇండ్ల పైకప్పు, చెట్లు నేలమట్టం చేసింది. నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనిలో సోమవారం సాయంత్రం భారీగా వీచిన గాలులతో కురిసిన అకాల వర్షం జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసింది. పైలాన్ కాలనిలోని బైపాస్ ప్రసాద్ వైన్స్ రేకుల షెడ్డు,అక్కడక్కడ రేకుల ఇండ్ల పైకప్పు వీచిన గాలి వానకు దెబ్బతిన్నాయి.

మర్రిగూడ : మండలంలోని పలు గ్రామాలలో సోమవారం మధ్యాహ్నం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన వర్షం తాకడికి పలుచోట్ల చెట్లు విరిగిపడి కరెంటు వైర్లు తెగిపడ్డాయి. కొన్ని ఇండ్లపై కప్పులు గాలికి ఎగిరిపడి తీవ్ర నష్టం సంభవించింది. ప్రభుత్వం స్పందించి తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.

కరెంటు తీగలపై వేలాడుతున్న తాటి చెట్టు గెల

పట్టించుకోని విద్యుత్తు అధికారులు

నవతెలంగాణ-మాడుగులపల్లి



మాడుగులపల్లి మండలంలోని తోపుచర్ల గ్రామ పరిధిలో జననివాసాల మధ్య ఉన్న కరెంటు స్తంభానికి తీగలపై తాడిచెట్టు గెలాడుతుంది. ఇది గత పది రోజులుగా తీగలపై వేలాడుతుందని, విద్యుత్ అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని సోమవారం స్థానిక ప్రజలు తెలిపారు. ఇలా ఉంటే ఇప్పుడున్న ఈ వేసవి కాల వాతావరణ పరిస్థితిలో గాలి దుమ్ములకు షార్ట్ సర్క్యూట్ అయ్యి కరెంటు తీగలు తెగి ఇండ్ల మీద పడితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆ చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి తీగలపై వేలాడుతున్న ఆ గెలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్ల మరమ్మతులకు రూ .50 లక్షలు మంజూరు

నవతెలంగాణ-దేవరకొండ

మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లపై ఏర్పడిన గుంతలు, లింకు రోడ్డు మరమ్మతులకు రూ.50 లక్షలు కేటాయించినట్టు మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ తెలిపారు. సోమవారం నిర్వహించిన మున్సిపల్ సాధారణ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు ఆయన తెలిపారు. మిషన్ భగీరథ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కారణంగా రోడ్లపై ఏర్పడిన గుంతలు, లింకు రోడ్డు మరమ్మతుల పనులను చేయనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ ఎండీ.రహత్ అలీ, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్త పనులు గుర్తించి అంచనాలు తయారు చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



ప్రతి గ్రామపంచాయతీలో కొత్త పనులు గుర్తించి అంచనాలు తయారు చేసుకోవాలని ఎంపీడీవో జ్యోతిలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీలో ప్రతిరోజు 200 మంది కూలీలతో పని చేయించాలన్నారు. కొలతల ప్రకారం పని చేయించి యావరేజ్ 272 రూపాయలు వచ్చేలా మార్కింగ్ ఇచ్చి పనులు చేయించాలని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలో గ్రీన్ ప్లాన్ ప్రకారం మొక్కలు ఎంపిక చేసుకోవాలని 100 శాతం జర్మినేషన్ ఉండాలన్నారు. ప్రతి గ్రామపంచాయతిలో ఉన్న కాంపోస్ట్ షెడ్‌లో కాంపోస్ట్ మేకింగ్ ఒక వారంలో పూర్తి చేయాలని సూచించారు. గ్రామపంచాయతి స్మశాన వాటికలను వాడుకలోని తీసుకరావాలని, నీళ్ళు, కరెంట్, సదుపాయలు తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామపంచాయతీలో క్రీడా ప్రాంగణ స్థలాలు ఎంపిక చేసి అంచనాలు తయారు చేసి పనులను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. వేసవికాలం కాబట్టి ప్రజలకు నీటి సమస్య లేకుండా పంచాయతీ కార్యదర్శులు చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ వీరారెడ్డి, ఎపిఓ కళావతి, టిఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నందనవనం పల్లె ప్రకృతి వనం

- చుట్టూ నీడనిచ్చే చెట్లు
- రకరకాల పూల పండ్ల మొక్కలు
- మండలానికే ఆదర్శంగా వెల్మగూడెం ప్రకృతి వనం

నవతెలంగాణ-పెద్దవూర

పల్లె ప్రకృతి వనాలు పచ్చని హారాలయ్యాయి. అవెన్యూ ప్లాంటేషన్స్ మొక్కలు స్వాగత తోరణాలయ్యాయి.. హరితహారంలో నాటిన మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. ఇలా పల్లెలు అన్ని సుందర వనాలయ్యాయి. మండలంలోని వెల్మగూడెం గ్రామంలో చెరువు ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏడేళ్లలో ఉపాధిహామీ పనులలో నాటిన మొక్కలు గ్రామస్తులకు నీడనిస్తున్నాయి. వాతావరణంలో కాలుష్యాన్ని తగ్గిస్తూ పర్యావరణ సమతుల్యాన్ని పెంచుతూ గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. పల్లె ప్రకృతి వనం అవెన్యూ ప్లాంనంటేషన్లు గ్రామస్తులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. సాయంత్రం వేళ గ్రామస్తులు వ్యాయాయం చేస్తున్నారు. పిల్లలు ఆటలాడుతూ, వృద్ధులు సేద తీరుతూ కనిపిస్తున్నారు. ఈ ప్రకృతి వనంలో ప్రతిరోజు ఉదయం, సాయింత్ర వేళల్లో సర్పంచ్ రావుల శ్రీనివాస్ తన సిబ్బందితో పరిశీలించి నీళ్ల పెడుతుంటారు.



రకరకాల మొక్కలు

ఈ ప్రకృతి వనంలో ఉసిరి, నేరేడు, టేకు, వెలగ, వేప, విప్ప, చందనం, రేగు, కనుగ కుంకుడు, పనస, చీమచింత, అందుగా, నెమలినార, చింత, ఈత, హెన్నా,నిమ్మ సీతాఫలం, జామ, దానిమ్మ, కరివేపాకు, నిమ్మతాటి, వెదురు, జమ్మి, వావిలి, గులాబీ, మల్లె, తంగెడు, అడ్డసారం, సపోట పారిజాతం, తిప్పతీగ, పొడపత్రి, జీవ, వెదురు, గచ్చకాయ, గోరింట, వేప వంటి పూలు, పండ్లు, నీడనిచ్చేచెట్లతో అందంగా దర్శనమిస్తున్నాయి. ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్న వెల్మగూడెం పల్లె ప్రకృతి వనం మండలానికే ఆదర్శంగా నిలిచింది.

పదవితో బాధ్యతలు పెరుగుతాయి

నవతెలంగాణ-నల్లగొండ

పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు అన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో పనిచేస్తున్న ఏడుగురు ఏఎస్ఐలకు పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రజలతో మమేకం అవుతూ బాధ్యతతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. బాధితుల న్యాయం జరిగే విదంగా పనిచేయాలని అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని చెప్పారు. అనంతరం ట్రాఫిక్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి ఎండ వేడిమికి తట్టుకునేందుకు (కంటి అద్దాలు) సన్ గ్లాస్‌లు, కూలింగ్ హెల్మెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ స్పర్జన్ రాజ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, సెక్రటరీ సోమయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో దోపిడీ

- లారీల కొరత లేకుండా చూడాలి
- త్వరితగతిన ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి :జెడ్పీటీసీ

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర అందించే లక్ష్యంతో పీఏసీఎస్,ఐకెపి కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు దోపిడికి గురవుతున్నారని స్థానిక జెడ్పీటీసీ, జిల్లా కాంగ్రెస్ జెడ్పీ ఫోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని ఘనపురం వరి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించి, రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైస్ మిల్లు యజమానులు తాలు పేరుతో కొర్రీలు పెడుతూ క్వింటాకు 5 కేజీల వరకు తరుగు ఇస్తేనే ధాన్యం దిగుబతి చేసుకుంటామని లారీలను నిలిపివేయడంతో లారీ యజమానులు అదనపు కిరాయి కింద రూ.2 వేల వరకు రైతుల వద్ద వసూలు చేయడం, హమాలీలకు, సిబ్బందికి డబ్బులు ముట్ట చెప్పడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. డిఎస్ఒకు ఫోన్ చేసి రైతుల కష్టాలను అర్థం చేసుకొని అవకతవకలు జరగకుండా చూడాలని, మిగిలిన వరి ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా మిల్లుల వద్ద త్వరితగతిన దిగుమతి అయ్యేల చూసి,లారీల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, కార్యనిర్వాకాహాధ్యక్షులు నెరమటి సతీష్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, పాండు నాయక్, లక్ష్మణ్‌నాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయి

చిట్యాల : క్రీడలు మానసికంగా దృఢంగా ఉండటానికే కాకుండా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండడానికి ఎంతో దోహదపడుతాయని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్ధుడు అన్నారు. జిల్లా యువజన క్రీడా సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో ఉరుమడ్ల గ్రామంలో ఈనెల 1 నుండి 31 వరకు హాకీ ఉచిత శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. దీనికి అనుమతినిచ్చిన సంస్థ జిల్లా అధికారి మక్బూల్ అహ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ శిబిరం కోచ్ గంగాపురం రాము, వ్యాయామ ఉపాధ్యాయులు కొండ పరమేష్, సుంకరి మల్లేష్, వెలుగు చంద్రశేఖర్, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మేడే వేడుకలు

నవతెలంగాణ-చండూర్



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో చండూరు, గట్టుప్పల్ సబ్ స్టేషన్ ఆవరణలో ఘనంగా మేడే వేడుకలు సోమవారం నిర్వహించారు. అనంతరం చండూరు సబ్ స్టేషన్ ఆవరణలో డివిజన్ కోశాధికారి ఎండీ.షరీఫ్ పాష జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా కార్యదర్శి ఎన్.వెంకటయ్య కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా కార్మికుల సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ 1104 యూనియన్ అన్నారు. రోజు రోజుకి విద్యుత్ సర్వీసుల కనెక్షన్ల సంఖ్య పెరిగి లైన్ మెన్‌లపై అధిక పని భారం పడుతుందని, తక్షణమే క్షేత్రస్థాయిలో అదనపు జూనియర్ లైన్ మెన్‌లను నియమించాలన్నారు. విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఉందన్నారు. ఆ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అదనపు కార్యదర్శి టీ.శ్రీనివాసులు, నల్లగొండ డివిజన్ అధ్యక్షులు పి.రాంబాబు, నల్గొండ డివిజన్ అదనపు కార్యదర్శి ఆర్. బాలు, డిస్కం ఆర్గనైజేషన్ సెక్రటరీ బి ముత్తయ్య, డివిజన్ కోశాధికారి ఎండీ. షరీఫ్ పాష, సబ్ డివిజన్ లీడర్ వంగూరి వెంకన్న, చండూరు సెక్షన్ లీడర్ ఎండీ. షజ్జు పాష, మాధవరెడ్డి, ముత్యంరెడ్డి, గిరి, మనోహర్‌రెడ్డి, గోవర్ధన్, చంద్రమౌళి, కుమార్, సైదులు, వెంకటరమణ, కృష్ణ, హరిలాల్, నరసింహ పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగిన ఇండ్ల పట్టాల పంపిణీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

హిల్ కాలనీలో ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం సోమవారం రెండో రోజు కొనసాగింది. నందికొండ వైస్ చైర్మెన్ మంద రఘువీర్ సోమవారం 4వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ 90 మంది లబ్దిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ నిరంజన్, శ్రీను, మత్రు నాయక్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయంగా కృషి చేస్తానని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్త బావి గ్రామంలో తన సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు బావి మోటర్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా తమ వంతు సహాయంగా అవసరమున్న ప్రతి గ్రామంలో బోరు బావులను ఏర్పాటు చేసి ప్రజలందరికీ నీటి సౌకర్యం కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాణి రాజు, ఆర్ జగన్ నాయక్, వేరుకొండ రాము , మాజీ ఎంపీటీసీ పిల్లి రామస్వామి, భాస్కర్, మంగ్య నాయక్,ఖదీర్, సేవ, పిల్లి కృష్ణ, దాసరి మల్లయ్య ,సత్తయ్య ,రామలింగం తదితర గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

క్రికెట్, వాలీబాల్ కిట్లు పంపిణీ

కొండమల్లేపల్లి మండల పరిధిలోని దేవరోని తండా గ్రామంలో యువకులకు ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి తన సొంత నిధులతో పదివేల రూపాయల విలువగల క్రికెట్, వాలీబాల్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలను ఆడటం అలవాటు చేసుకోవాలని దీంతో వారికి మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యానికి, స్నేహభావానికి ఎంతో దోహదపడతుందన్నారు. చదువుతోపాటు ప్రతి ఒక్క యువతి, యువకులు అందరూ కూడా ఆటలు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను వెలికి తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ రాకేష్ నాయక్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆర్.జగన్ నాయక్, ఉపసర్పంచ్ మంగ్యా నాయక్, భాస్కర్, రవి, ఖదీర్, సేవ, యువకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు ఎంపీపీ మామిడి పండ్లను పంపిణీ చేశారు.